

నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట

1 యాదాద్రిభువనగిరి

మంగళవారం 25 జులై 2023

దేవాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-మద్దిరాల

మండలంలోని చిన్ననెమిల ఆవాస ప్రాంతం గుట్టకాడితండావాసులు నిర్మించనున్న శ్రీ శివుడు సురేష్ దేవాలయం నిర్మాణానికి ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ వాణి శ్రీకాంత్‌రాజ్ దేవాలయకమిటీకి రూ.లక్ష భారీవిరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు కులమతాలకతీతంగా భక్తిభావాన్ని అలవర్చుకోవాలన్నారు. అనంతరం మండలంలోని చౌల్లాతండాలో స్వాతంత్ర్య సమరయోధులు,సీపీఐ(ఎం) నాయకులు లచ్చీరాంనాయక్ అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహంపై పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ మండల బాధ్యులు తస్నీరు మహేష్,తునికి బద్రి,దువ్వ యాదగిరి, కొండమధు, ఆచారి, సురేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

పార్టీని భ్రష్టు పట్టించిన కుంభం

-పీసీసీ కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్

నాలుగేండ్లుగా కాంగ్రెస్ పార్టీని డీసీసీ అధ్యక్షులుకుంభం అనిల్ కుమార్ భ్రష్టు పట్టించాడని పీసీసీ కార్యదర్శి పోత్నక్ కుమార్ విమర్శించారు. అనిల్‌కుమార్‌రెడ్డి పార్టీ మారడంపై ఆయన మాట్లాడారు.మండల, పట్టణ కమిటీలు పూర్తిస్థాయిలో వేయలేని వ్యక్తి అన్నారు. గతంలోనే ఎమ్మెల్సీ పదవి కోసం పలు ప్రయత్నాలు చేసి విఫలం కావడంతో తిరిగి కాంగ్రెస్ పార్టీలో కొనసాగారని తెలిపారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్టీ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి అనే వ్యక్తి పోయినంత మాత్రాన కాంగ్రెస్ జరిగే నష్టం ఏమీ ఉండదన్నారు. ఈ నెల25న భువనగిరి బైపాస్ రోడ్ లోని న్యూ వివేరా హోటల్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ప్రమోద్ కుమార్ తెలిపారు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అమరుల త్యాగం వృథా కనీయం

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

అమరుల త్యాగం ఎప్పటికీ వృథా కావని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు.మండలంలోని పుట్టపాక గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం అమరవీరులు సుక్క అబ్బయ్య,మర్రి నర్సిరెడ్డి, నడికుడి శంకరయ్య, నడికుడి బచ్చయ్య ల 24వ వర్ధంతి సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎన్ఆర్ ట్రస్ట్ సహకారంతో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరాన్ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్‌తో కలిసి ప్రారంభించారు. నల్గొండ జిల్లా కేంద్ర ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు 41 మంది యువకుల నుండి రక్తాన్ని సేకరించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో నర్సిరెడ్డి మాట్లాడారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మతతత్వ రాజకీయాలకు పాల్పడుతోందన్నారు.ప్రజల మధ్య కుల మత వైషమ్యాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుతుందన్నారు.ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే నియంత్రించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కు వ్యతిరేకంగా పోరాడుతూ,ప్రజల పక్షాన నిలబడి ఉండటమే అమరులకు నిజమైన నివాళి అర్పించినట్టన్నారు.అమరుల జ్ఞాపకార్థం సేకరించిన రక్తాన్ని ప్రమాద సమయంలో ఇతరులకు అందించడం కోసం ప్రతి ఏటా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్న యువకులను ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంలో పుట్టపాక గ్రామ యువత అందరికి ఆదర్శమన్నారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర అనగంటి వెంకటేష్ మాట్లాడుతూ పుట్టపాక ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ కమిటీలను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం గ్రామంలోని అమరవీరుల స్మారక భవనంపై సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జహంగీర్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు అమరవీరులకు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బహిరంగ సభలో ప్రజానాట్యమండలి కళాకారులు పాడిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పీఎన్ఎం రాష్ట్ర ధ్యక్షులు వేముల ఆనంద్,పార్టీ సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాసరెడ్డి,మండల



కార్యదర్శి దోడ యాదిరెడ్డి,నాయకులు దోంతగాని పెద్దులు,గ్రామ ఎంపీటీసీ మర్రి వసంత నర్సిరెడ్డి,గుంటోజు శ్రీనివాసచారి,గడ్డం వెంకటేష్,పిట్ట రాములు, అయితరాజు గాలయ్య,వర్కల చంద్రశేఖర్,తుమ్మల నర్సిరెడ్డి,పాంగుల శంకర్,దొంతగాని అమరేందర్,కొత్త శ్రీకాంత్,పల్లె మధుకృష్ణ, కేసిరెడి యాదవరెడ్డి,పంకర్ల యాదయ్య, గాజుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నిసిగ్గుగా వ్యవహరిస్తున్న బీజేపీ మణిపూర్ ప్రభుత్వం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి

నవతెలంగాణ-నకిరేకల్

మణిపూర్ రాష్ట్రంలో సుమారు మూడు నెలల కాలం నుంచి సభ్య సమాజం తలదించుకునేలా మానభంగాలు, అత్యాచారాలు, దోపిడీలు, గృహ దహనాలు జరుగుతున్న మణిపూర్‌లోని బీజేపీ ప్రభుత్వం నిస్సిగ్గుగా వ్యవహరిస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక నర రాఘవరెడ్డి భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం రాజకీయంగా లబ్ధి పొందడం కోసం మెజార్టీ వర్గీయులైన మైథిలి మెప్పు పొందడం కోసం ప్రతిపక్షాలను సంప్రదించకుండా, ప్రతిపక్షాలతోటి చర్చలు జరపకుండా ఏకపక్షంగా మైథిలకు గిరిజన హోదా కల్పించిందన్నారు. దేశ రక్షణ కోసం పనిచేసిన సైనికుల భార్యలు కూడా వివస్త్రను చేసి ఊరేగించడం ప్రపంచ దేశాల ముందు మన దేశం తలదించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఇంత జరిగినా రాష్ట్ర ముఖ్యమంత్రి బీరన్ సింగ్ నిర్లజ్జగా రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు వందలాదిగా జరిగాయని చెప్పడం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చర్చ జరిపి అఖిలపక్ష కమిటీని వేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సరిహద్దు రాష్ట్రమైన మణిపూర్‌లో రెండు నెలలకుపైగా రాష్ట్రంలో ఇంతటి ఘోరం జరుగుతుంటే కేంద్రం, రాష్ట్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా, శాంతి భద్రతలను



కాపాడకుండా ఘోరంగా విఫలమైందన్నారు. 35 లక్షల జనాభా కలిగిన చిన్న రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడలేనటువంటి ఈ ప్రభుత్వం దేశానికి ఏం రక్షణ కల్పిస్తారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని అక్కడి రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి శాంతి భద్రతలు నెలకొల్పాలన్నారు. లేని పక్షంలో బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, ఎండీ.హసీం, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, కేతపల్లి మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, మహిళా సంఘం నాయకురాలు ఇందిరా, రైతు సంఘం నాయకురాలు లక్ష్మి, మాజీ ఎంపీటీసీ వంటిపాక కృష్ణ, ఆదిమల్ల సుధీర్, వంగూరి వెంకన్న పాల్గొన్నారు.

కోమటిరెడ్డి వల్లనే వెళ్లి పోతున్నా..

- రేవంత్ రెడ్డి సహకరించారు
- నా వెంట ఉన్న వారికి అభినందనలు
- డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- కేసీఆర్ సమక్షంలో కుంభం బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ - భువనగిరి

ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వల్లనే పార్టీ విడిచి వెళుతున్నానని డీసీసీ అధ్యక్షులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన ప్రగతి భవానికి వెళ్లి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు ప్రకటించారు. మంత్రి జగదీశ్‌రెడ్డి జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదారి కిషోర్‌కుమార్, డీసీసీబీ అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డితో కలిసి తర్వాత ప్రగతిభవన్‌లో కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కేసీఆర్ గులాబీ కాండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు ఒక్కసారిగా అయోమయంలో పడిపోయారు. ఉదయం కాంగ్రెస్ కార్యకర్తలతో ముఖ్య సమావేశం పెట్టి కాంగ్రెస్ లో జరుగుతున్న విషయాలను ఏకరువు పెట్టారు. పార్టీ బలోపేతం కోసం నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడినట్లు తెలిపారు. జిల్లా ప్రజలు ముఖ్యంగా భువనగిరి నియోజకవర్గ ప్రజలు తన వెంట నడిచి కాంగ్రెస్‌ను గెలిపించడానికి కృషి చేశారని తెలిపారు. 2018 ఎలక్షన్లలో ఓడిపోయిన వెనుకంజ వేయలేదన్నారు. కార్యకర్తలు పార్టీ వెంబడి ఉన్న ఎంపీ ఫోన్లు చేసి ఇతర కౌన్సిలర్లతో ప్రోగ్రాంలు చేయించేవాడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి మంచి భవిష్యత్తు వస్తున్న వేల కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాశనం చేశారని తెలిపారు. తను గెలవకపోగా నల్గొండ, ఇబ్రహీంపట్నం, తుంగతుర్తి జనగామ, నకిరేకల్ మునుగోడు, భువనగిరి నియోజకవర్గాల్లో ఆరేడు సీట్లు కావాలని పట్టుబడుతున్నారని తెలిపారు. తనకు, తమ్మునికి, తన తమ్ముని భార్యకు, తన చౌకీదారులకు సీట్లు ఇప్పించేందుకు కృషి చేస్తారన్నారు. గెలిచే సీటును ఓడించడానికి ప్రయత్నిస్తారని తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి తనకు పూర్తి సహాయ సహకారాలు అందించి పార్టీకి ముందుకు నడపమని కోరినట్టు తెలిపారు. తను బీసీల మధ్య పెరిగానని బీసీలు రాజకీయంగా ఎదగాలని కోరుకునే వ్యక్తిని అన్నారు. తన వెంట ఉండి తనకు ప్రోత్సాహం అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు తెలిపారు. కుంభం వెంట వలిగొండ భువనగిరి పోచంపల్లి బీబీనగర్ సంబంధించిన నాయకులు ఉన్నట్లు సమాచారం. వీరిని త్వరలోనే ప్రత్యేక సమావేశం పెట్టి బీఆర్ఎస్‌లో చేరుతారని సమాచారం. దీంతో భువనగిరి నియోజకవర్గంలో ఒక్కసారిగా బీఆర్ఎస్ బలం మరింత పెరిగింది.

పార్టీలో వర్గ విభేదాలు సృష్టిస్తున్నారు

నన్ను ఇబ్బందులుకు గురి చేస్తున్నారు

ఏకరుపెట్టిన డీసీసీ అధ్యక్షులు కుంభం

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుంటున్న సమయంలో కొందరు పార్టీలో వర్గ విభేదాలు సృష్టిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి విమర్శించారు. సోమవారం ఉదయం భువనగిరి న్యూ వివేరా హోటల్లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు విషయాన్ని స్పష్టపరిచేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు.గతంలో తనకు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ పదవి ఇస్తానన్న తను వద్దనుకొని ఈ పార్టీలో కొనసాగుతున్నానని తెలిపారు. గతంలో ఈ నియోజకవర్గంలో పోటీ చేసిన అభ్యర్థులు పలువురు ఓడిపోయిన తర్వాత నియోజకవర్గం వైపు చూడలేదన్నారు. తాను మాత్రం ఓడిన ప్రజల సమస్యలను పరిష్కరించుకుంటూ కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటున్నానని తెలిపారు. తనకు వ్యాపారాలు ఉన్నాయన్నారు. అయినా ప్రజలకు సేవ చేయాలని కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయతల ముందు వ్యాపారాలను పక్కకు పెట్టి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేసానని తెలిపారు. కరోనా సమయంలో వేలాదిమందికి ఆక్సిజన్ సరఫరా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గంలో బలంగా ఉన్న వర్గ విభేదాల వల్ల ఓడిపోతూ వస్తుందన్నారు. నెల రోజులుగా కాంగ్రెస్ లో వంం ఏర్పర్చి తీవ్రమైన ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ వర్గ పోరును భరించలేకపోతున్నానని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సమావేశానికి వచ్చిన ద్వితీయ స్థాయి నాయకులు నేరుగా కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై విమర్శలు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్. నాయకులు కే సోమయ్య, బీస్కుంట్ల సత్యనారాయణ కౌన్సిలర్లు వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం..

రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్, జీపు యాత్రలు

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అర్ఎల్.మూర్తి



నవతెలంగాణ - భువనగిరి

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్, జీపుయాత్రలు చేపట్టనున్నట్టు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ భవన్‌లోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశంజిల్లా అధ్యక్షులు బుర్ర అనిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యి నెల రోజులకుపైగా గడుస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వ విద్యా సంస్థలు కు పూర్తి స్థాయిలో యూనిఫామ్, పాఠ్య పుస్తకాల అందించలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 26, వేల టీచర్ పోస్టులు ఖాళీలు ,ఎంఈఓ, డీఈఓ పోస్టులు ఖాళీలు ఉన్నాయన్నారు. గురుకులాలు, హస్టల్స్ నాణ్యమైన భోజనం అందడంలేదన్నారు. కార్పొరేట్ ,ప్రైవేట్ విద్యాసంస్థలు విచ్చల విడిగా లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నాయన్నారు. బీసీవసతిగృహాలకు ఆన్ లైన్ పద్ధతిలో ప్రవేశాలు జరిపే పద్ధతిని వెనక్కి తీసుకోవాలని పాత పద్ధతిలో ప్రవేశాలు నడిపించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 4 నుంచి నుంచి 9 వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కార కోసం సైకిల్ యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు జిల్లా సహాయ కార్యదర్శులు చింతల శివ, కాసుల నరేష్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియ రాజు, వేముల నాగరాజు జిల్లా కమిటీ సభ్యులు ఈర్ల రాహుల్ , వట్టిపల్లి శివ, మేకల జలంధర్ పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు, దుస్తుల తయారీపై శిక్షణ

నవతెలంగాణ-గరిడేపల్లి

కృషి విజ్ఞాన కేంద్రంలో యువతులకు నెల రోజుల పాటు కుట్టుమిషన్లు, దుస్తుల తయారీపై యువతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహిసున్నట్టు గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎస్. సుగంధి తెలిపారు.మండలపరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో కృషి విజ్ఞానకేంద్రంలోని యువతులు, గృహిణులు ఖాళీ సమయంలో దుస్తులను కుట్టుకుని దుస్తుల తయారీ ద్వారా ఖర్చులను ఆదా చేసుకోవచ్చన్నారు.తద్వారా స్వయంఉపాధి కూడా పొందొచ్చన్నారు.కేవీకే ఇన్‌చార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి.లవకుమార్ శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు.యువతులు కుట్టుమిషన్లు, దుస్తుల తయారీలో తగు వృత్తి నైపుణ్య శిక్షణను మాస్టర్ ట్రైనర్ ద్వారా వివిధ రకాల దుస్తులను కుట్టడం నేర్చుకునేలా ప్రాక్టికల్ శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.తదుపరి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం పొందటానికి కూడా అవగాహన కల్పిస్తూ తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు.ఈ ఈ కార్యక్రమంలో 20 మంది పాల్గొన్నారు.

18 ఏండ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలి

- అదనపు కలెక్టర్ భాస్కరరావు

నవతెలంగాణ -భువనగిరి

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు సూచించారు. సోమవారం పట్టణంలోని వెటర్నరీ ఆసుపత్రిలో బూత్ లెవల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లకు జరిగిన రెండవ విడత ప్రత్యేక ఓటరు సవరణ అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితా రూపకల్పనలో బూత్ లెవల్ ఆఫీసర్ల పాత్ర కీలకమన్నారు. ఏ ఒక్క ఓటరు కూడా ఓటు లేకుండా ఉండొద్దని, అక్టోబర్ 10నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలన్నారు.బూత్ లెవల్ ఆఫీసర్లు 6,7,8 ఫారములపై, బీఎల్ఓ యాప్ వినియోగంపై స్పష్టమైన అవగాహన పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, తహసిల్దార్ వెంకటరెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ రుక్ముద్దీన్, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు నర్సిరెడ్డి, హరినాథ్ రెడ్డి, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లు సత్తిరెడ్డి, నరేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. సోమవారం దేవరకొండ మున్సిపాలిటీలో 6వ వార్డు జంగాల కాలనీలో బస్తి దవాఖానను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. బస్తి దవాఖానలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానలలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అల్లంపల్లి నర్సింహ, వైస్ చైర్మెన్ రహత్ అలీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టీవీఎన్



రెడ్డి, స్థానిక కౌన్సిలర్ గోపాలదాసు చెన్నయ్య, డిప్యూటీ డీఎంహెచ్ఓ కృష్ణకుమారి, కమిషనర్ వెంకటయ్య, ఏఈ రాజు, కౌన్సిలర్లు మహమ్మద్ రైస్, ముడవత్ జయప్రకాష్ నారాయణ, పొన్నబోయిన సైదులు, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీలో చేరిక

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 7,8,14 వార్డులకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ, టీడీపీల నాయకులు సోమవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. చేరిన వారికి ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలనలో ప్రజలు విసిగిపోయారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో జాజుల గణేశ్, ఎర్ర పెద్దశంకర్,



నర్సింహా, బద్రి గాలయ్య, లందగిరి సాయికుమార్, యాదయ్య, మల్లేశం, శ్రీనివాస్, లింగస్వామి, కొండపల్లి మహేశ్, కొయ్యడ నర్సింహాగౌడ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పన్నాల రాజిరెడ్డి, పాశం కృష్ణ, లందగిరి యాదయ్య పాల్గొన్నారు.

మణిపూర్‌లో మారణహోమాన్ని ఖండించండి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



మణిపూర్‌లో జరుగుతున్న జాతుల మధ్య పంచాయితీని ఖండించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.సోమవారం స్థానిక జిల్లా కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.80 రోజులుగా మణిపూర్ రాష్ట్రంలో జాతుల మధ్య బీజేపీ పంచాయతీ పెట్టి ఏం తెలియనట్టుగా చూస్తుందని విమర్శించారు.మణిపూర్ రాష్ట్రంలో మైతిల తెగ 54శాతం మెజార్టీ ఉండగా వారికి ఎస్టీ హోదా కల్పించాలని అక్కడ హైకోర్టు తీర్పు ఇవ్వగా రిజర్వేషన్ ఎక్కడ పోతున్నదని కుకి తెగ కూడా కోర్టులో పిటిషన్ వేసిందన్నారు.ఆ విచారణ జరగక ముందే అక్కడి బీజేపీ ప్రభుత్వం మైతిలకు అనుకూలంగా మాట్లాడడంతో మైతిలు రెచ్చిపోయి మైనార్టీగా ఉన్న కుకితెగలపై విధ్వంసాలకు, మాన, ప్రాణాలకు భంగం వాటిల్లే విధంగా గుంపులు గుంపులుగా కుకి తెగలపై దాడులు చేసి వారిని కాల్చి చంపడం బాధాకరమని తెలిపారు.డబుల్ ఇంజన్ ప్రభుత్వం అక్కడ జరుగుతున్న హింసాకాండను ఆపలేక పోయిందన్నారు.అందుకే నేడు జిల్లావ్యాప్తంగా సీపీఐ(ఎం), సీపీఐల ఆధ్వర్యంలో జరిగే నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాదివెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరి రావు,మట్టిపల్లి సైదులు,కోటగోపి,చెరుకు ఏకలక్ష్మీ, వేల్పుల వెంకన్న, జె.నర్సింహారావు,చినపంగి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



పనుల్లో వేగం పెంచాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ సూర్యాపేటకలెక్టరేట్

నూతన కలెక్టరేట్ పనులలో వేగం పెంచాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు.సోమవారం కుడకుడలోని నూతన కలెక్టరేట్ సందర్శించి పలు గదులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆవరణలోని గ్రీనరి ఎక్కువగా ఉండాలని ఆదిశగా పెంచాలన్నారు. వర్షాలు పడుతున్నందున నాటిన మొక్కల పాదుల్లో నీటి నిల్వలు ఉండకుండా చూడాల న్నారు ఆవరణలోని రోడ్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. పనులలో నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఈఈ యాకుబ్, కాంట్రాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు

- పోలీస్ గ్రీవెన్స్‌కు 40 ఫిర్యాదులు
- జిల్లా ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్పీ అపూర్వారావు అన్నారు. ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్‌కు 40 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా ఎస్పీ అపూర్వరావ్ ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి సమస్యలను త్వరగా పరిష్కరించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

పదోన్నతితో పాటు బాధ్యతలు పెరుగుతాయి

జిల్లా నుండి నూతనంగా ముగ్గురు ఎస్ఐ నుండి సీఐలుగా, ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో పనిచేస్తున్న 7 మంది హెడ్ కానిస్టేబుల్‌లకు ఏఆర్ఎస్ఐలుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఎస్పీ అపూర్వరావును మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకేను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలతో మమేకం అవుతూ బాధ్యతతో పని చేసి ప్రజల మన్ననలు పొందే విధంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ హనుమంతరావు, ఆర్ఐలు స్పర్జన్ రాజ్, శ్రీను, సంతోష్, హరిబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు పీజీ నాలుగవ సెమిస్టర్ పరీక్ష వాయిదా

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కేజీబీవీ పరీక్షల కారణంగా ఈనెల 25 న జరగాల్సిన పీజీ నాలుగవ సెమిస్టర్ పరీక్ష వాయిదా వేస్తున్నట్లు ఎంజీయూ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మిరియాల రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా సెమిస్టర్ పరీక్షలు ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్, ఎల్ఎల్బీ, ఐఎంబీఏ పరీక్షలు యధావిధిగా జరగనున్నాయని తెలిపారు. జూలై 26 నుండి జరగాల్సిన పీజీ పరీక్షలు ముందుగా ప్రకటించిన టైం టేబుల్ ప్రకారం నిర్వహించనున్నట్లు, పూర్తి వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలియజేశారు.



'పాఠశాలల పనివేళలల మార్పు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి'

నల్లగొండ కలెక్టరేట్ : ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పనివేళలను ఉదయం 9 గంటల బదులు 9.30 గంటలకు ప్రారంభించటం అశాస్త్రీయమని, వెంటనే ఉపసంహరించుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పని వేళలు మార్చాలంటే నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి విద్యార్థులు, తల్లిదండ్రులు తదితర భాగస్వాముల (స్టేక్ హోల్డర్స్) అభిప్రాయాలను సేకరించి నిర్ణయించాల్సి ఉంది. విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చిన సందర్భంలో ఆ విధంగా చర్చించి నిర్ణయించిన ప్రస్తుత పనివేళలను ఏమాత్రం చర్చ లేకుండానే మార్పు చేయటం విచారకరమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుపై ప్రభావం చూపుతుంది. కావున రాష్ట్ర విద్యాశాఖ పాఠశాలల పనివేళలల మార్పుపై అశాస్త్రీయంగా ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

జీపీ కార్మికుల సమస్యలు న్యాయమైనవి



కనగల్‌లో...

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్రవ్యాప్తంగా గత 19 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు తమ హక్కుల కోసం సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని కార్మికులవి న్యాయమైన డిమాండ్‌లని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. సోమవారం కనగల్ మండల కేంద్రంలో గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు ప్రభావతి సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కానుగు లింగస్వామి, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఎండీ. సుల్తాన, సీఐటీయూ మండల నాయకులు ముద్దం లింగయ్య, శంకర్, యాదయ్య, మురుసు మంజుల, రాణి, రవి, దాసరి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో..

మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, కనీస వేతనం జి.ఓ నెం. 60 ప్రకారం 19,500 నిర్ణయించాలని సీఐటీయూ నల్లగొండ మండల కన్వీనర్ పోలే సత్యనారాయ, జేఏసీ జిల్లా కార్యదర్శి పోతేపాక వినోద్ కుమార్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గ్రామపంచాయతీ కార్మికుల 19వ రోజు సమ్మె సందర్భంగా నల్లగొండ మండలం ఎంపీడీవో ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ కార్మికులు మోకాళ్లపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇరిగి ఎల్లేష్, దున్నా అనిల్ కుమార్, పోలే నాగమణి, పొట్ట పంగి సైదులు, కుర్తాల మారేష్, బకరం



నల్లగొండలో...

మారయ్య, దున్న పెంటయ్య, మల్లయ్య, పాండు, శేఖర్ రెడ్డి, కళావతి, సైదమ్మ, భాగ్యమ్మ, సమీనా తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులు ఆగడాలు ఆపకపోతే అడ్డుకొని తీరుతాం

కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్

ఎంపీడీవో ఆఫీస్ ముట్టడి

చండూర్ : నల్లగొండ జిల్లాలో ఎక్కడలేని విధంగా చండూరు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఆగడాలు చేస్తున్నారని, ఆపకపోతే అడ్డుకొని తీరుతామని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ అన్నారు. సోమవారం చండూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ 19వ రోజు నిరసనగా సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముట్టడి చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పంచాయతీ కార్మికుల పట్ల చిన్నచూపు చులకన చేస్తే భవిష్యత్తులో మా యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామన్నారు. సామరస్యంగా



చండూర్‌లో...

నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మె నిర్వహించకుండా కొత్తవారిని పెట్టి తమ జీవితాలతో ఆడుకుంటే మిమ్ములను మీపై అధికారులని అడ్డుకుంటామని హెచ్చరించారు. జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ధర్నా అనంతరం ఎంపీడీవో యాకబ్ నాయక్‌కి వినతిపత్రం ఇచ్చి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జేరిపోతుల ధనంజయ, ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు రఫిక్, సీఐటీయూ మండల కన్వీనర్ మోగుదల వెంకటేశం, తెలంగాణ గ్రామ పంచాయతీ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకరయ్య, బొమ్మరబోయిన పుష్పలత, బిక్షమయ్య, వెంకటేశం, సైదులు, శంకరయ్య లింగమ్మ, ఉషమ్మ, సునీత, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి సరికాదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో జీపీ కార్మికుల చేపట్టిన సమ్మె 19వ రోజుకు చేరిన సందర్భంగా ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వట్టిపల్లి హనుమంతు, పెరుమాండ్ల మంజుల, పోలేపల్లి రాములు, నక్క నరసింహ, ఒంపు ముత్తమ్మ, ఊరు పక్క వెంకటయ్య, భారతమ్మ, ఏపూరి ముత్తయ్య, సిలివేరు మహేష్, కలకొండ సుజాత, జిల్లా అమృత, ఐతపాక పద్మ తదితరులు పాల్గొన్నారు.



మర్రిగూడలో...

మిర్యాలగూడ : సమస్యల సాధన కోసం నిరాహార దీక్షలు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చల్ల తేజ అండగా నిలిచారు. సోమవారం మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో నిరాహార దీక్షలు చేపడుతున్న పంచాయతీ కార్మికులకు చల్ల తేజ బృందం సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా కార్మికులకు చల్ల తేజ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు సైదులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)కి సత్తయ్య చేసిన సేవలు చిరస్మరణీయం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మండలంలో ప్రత్యేకించి చందుపట్ల గ్రామంలో సీపీఐ(ఎం)కి పుట్ట సత్తయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్సార్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తయ్య మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, మండల కార్యదర్శి రాచకొండ వెంకటగౌడ్, పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, నాయకులు సాకుంట్ల నరసింహ, వంటిపాక కృష్ణ, ఏర్పుల రాజేశ్వర్, సత్తయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులను సమావేశ పరచి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ఎంతో ప్రాధాన్యతతో కూడుకుని ఉన్నందున దరఖాస్తుల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేయాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమం కు ఆయా శాఖల జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా ఎవ్వరూ గైర్హాజరు కావద్దని సూచించారు. వచ్చే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులు సమీక్షించనున్నట్లు తెలిపారు. ప్రజావాణి వినతులపై తీసుకున్న చర్యల గురించి ఫిర్యాదుదారులకు తప్పనిసరిగా సమాచారం తెలియజేస్తూ..ప్రజావాణి సైట్‌లో పూర్తి వివరాలు అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. సలీం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండ జిల్లా పరిషత్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న స్కూల్ స్వీపర్ల దీక్షా శిబిరానికి ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. పాఠశాలల్లో అతి తక్కువ వేతనాలకు పని చేస్తున్న స్వీపర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయిన వారి స్థానంలో వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కింద 15 లక్షల రూపాయలు ఇవ్వాలని, నెలకు 10,500 పెన్షన్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, అర్హత కలిగిన వారికి జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పనస నర్సింహగౌడ్, ఎల్లయ్య, హనీఫ్, మేడిగా నాగయ్య, పూలమ్మ, ఇస్మాయిల్ స్వామి అజిత్ సోమలింగమ్మ, చాంద్ పాషా, యాదయ్య, ఎల్లమ్మ,వెంకన్న, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

'లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తులను రక్షించడానికి ఆర్థిక సహకారం అందిస్తామని చెప్పి లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ కొంతమంది దళారులతో లబ్ధిదారుల ఎంపిక జరుపుతూ అర్హత కలిగిన వృత్తిదారులకు అన్యాయం చేస్తున్నారని వృత్తి సంఘాల నాయకులు బండ శ్రీశైలం, గంజి మురళీధర్ విమర్శించారు. సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో నిజమైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని కోరుతూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం వాటి అమలు తీరు నిజమైన లబ్ధిదారులకు చేరటం లేదన్నారు. ఈ విషయంలో ఉన్నత స్థాయి అధికారులు జోక్యం చేసుకొని ప్రభుత్వ పథకాలను పేదలకు చేరే దిశగా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి నిజమైన లబ్ధిదారులను గుర్తించి మొదటగా వారికి ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ నాయకులు అవిశెట్టి శంకరయ్య, కొండా వెంకన్న, రుద్రారం పెద్దలు, సాగర్ల మల్లేష్, చెరుకు పెద్దలు, ఉప్పల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు వేగం

నవతెలంగాణ కథనానికి స్పందన

- లోతుగా ఉన్న గుంతల పూడ్చివేత
- అధికారుల పర్యవేక్షణలో నిర్మాణ పనులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి పట్టణంలో పాత జాతీయ రహదారి విస్తరణ పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డును తవ్వేసి రోడ్డుకిరువైపులా నాణ్యత పనులు చేపట్టడం లేదని నవతెలంగాణ దినపత్రికలో "ఇదేం విస్తరణ" శీర్షికతో ఆదివారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి రోడ్డును తవ్విన క్రమంలో ఏర్పడిన గుంతల్లో తాత్కాలికంగా మట్టిని నింపారు. ఆర్ అండ్ బీ సహాయ ఇంజనీర్ సంతోష్ పర్యవేక్షణలో చెట్లను తొలగించే ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా 50 ఫీట్ల విస్తీర్ణతో చేపట్టనున్న రోడ్డు పనులను ఆదివారం పట్టణ శివారులో గల హైదరాబాద్ బైపాస్ రోడ్డు నందు పనులను ప్రారంభించారు. విస్తరణ కోసం కాంట్రాక్టర్ నిర్లక్ష్యాన్ని, అధికారుల పర్యవేక్షణ లోపాన్ని తెలుపుతూ ప్రజల కష్టాలను నవతెలంగాణ దినపత్రిక వెలుగులోకి తేవడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. విస్తరణ పనులను వేగవంతం, నాణ్యతతో అధికారుల పర్యవేక్షణలో చేయిస్తున్నందుకుగాను ధన్యవాదాలు తెలిపారు.

మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచకపోతే సమ్మె తప్పదు

- జేఏసీ పిలుపు
- నల్లగొండలో ప్రారంభమైన రిలే దీక్షలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



మిషన్ భగీరదలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె తప్పదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పేర్కొన్నారు. సోమవారం నల్లగొండ ఎస్ఈ కార్యాలయం ముందు మిషన్ భగీరథ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను వారు ప్రారంభించి మాట్లాడారు. చాలీచాలని వేతనాలతో కార్మికులు తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రభుత్వము నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని ఆరోపించారు. వచ్చే తక్కువ వేతనాలు కూడా ప్రతి నెల రాకపోవడం వల్ల కార్మికులు సమస్యలతో సతమత మవుతు మానసిక వేదన గురై ఆత్మహత్య చేసుకున్న అధికారులకు పట్టింపు లేకపోవడం విచారకరమన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతినెల వేతనాలు చెల్లించని కాంట్రాక్టర్ లైసెన్సులు రద్దు చేసి బ్లాక్ లిస్టో పెట్టాలని, భవిష్యత్తులో ఏ టెండర్లలో పాల్గొనకుండా చూడాలని కోరారు. వేతనాలు రాక కుటుంబాన్ని పోషించుకోవడం భారమై నల్గొండలో చనిపోయిన మిషన్ భగీరద కార్మికురాలి మరణానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఇద్దరు పిల్లలు అనాధలుగా మారిపోయారని ఇలాంటి పరిస్థితి గురించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 16వేల మంది మిషన్ భగీరథ కార్మికులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు 10 లక్షల ఎక్స్ గ్రేషియ చెల్లించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలతో కుటుంబ పోషణ కష్టమై అప్పుల పాలవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలు పెంచకపోతే రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో నిరవదిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా ఛైర్మెన్ జే.శ్రీనివాస్, కో ఛైర్మెన్లు టీ. కృష్ణ, బీ.వెంకటేశం, కార్యదర్శులు ఎండీ.జానీ, ఎన్.శ్రీను, కే.సైదులు, లక్ష్మమ్మ, యాదమ్మ, సైదులు, శంకర్, రఫీ, వెంకటమ్మ, నరేందర్, మల్లేష్, నరేందర్, కృష్ణ, రవి, మధు తదితరులు పాల్గొన్నారు.

జీసీడీఓను తక్షణమే సస్పెండ్ చేయాలి

- సమస్యలు పరిష్కరించకుంటే కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తాం
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేష్, శంకర్

నవతెలంగాణ-పెద్దవూర



జీసీడీఓను సస్పెండు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారరపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర సోమవారం పెద్దవూర మండలకేంద్రానికి చేరుకున్న సందర్బంగా సైకిల్ యాత్రకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు సమస్యలకు నిలయాలుగా మారాయని పాఠశాలలో ఎస్ఓలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో ఏఒక్క పాఠశాలలో కూడా పూర్తిగా నోట్ బుక్స్ ఇవ్వకుండా జీసీడీఓ పర్సెంటేజ్‌లకు ఆశపడి విద్యార్థుల రక్తాన్ని తాగుతుతురన్నారు. చదువుకు దూరమైన విద్యార్థులను తిరిగి చదువు చెప్పించాలని ఉద్దేశంతో, ప్రభుత్వం లక్షల రూపాయల ఖర్చుపెట్టి కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలో ఏర్పాటుచేసి విద్యను అందిస్తుంటే దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేదన్న రీతిలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఎస్ఓల పనితీరు ఉందని విమర్శించారు. తక్షణమే జిల్లా కలెక్టర్, డీఈవో ఒక ప్రత్యేకమైన కమిటీ వేసి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జరుగుతున్నా అవినీతిపై ఉక్కు పాత మోపాలని డిమాండ్ చేశారు. సమస్యలకు నిలయాలుగా నల్లగొండ జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మారన్నారు. ఈనెల 31 లోపు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ , బుడిగ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



బిక్షం సేవలు మరువలేనివి :ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ

రావులపెంట భిక్షం సేవలు మరువలేనివని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. సోమవారం ఆయన స్థూపం వద్ద పూలమాలు లేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో బిక్షం కీలక పాత్ర పోషించారన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగార్జునచారి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుక విద్యాసాగర్, జంకు తండా సర్పంచి మాలోతు రవీందర్‌నాయక్, మాజీ సర్పంచ్ చింతల వెంకటేశ్వర్లు, ధనావత్ బిక్షనాయక్, ఉపాధ్యక్షుడు దనావత్ భగవాన్ నాయక్, వార్డు మెంబర్ చింతపల్లి సైదులు, అన్న పూరి నాగరాజు, మైనం భరత్ కుమార్, దుర్గయ్య, మాలోతు విజయ్, ప్రసాద్, సాలయ్య ఖాజా తదితరులు పాల్గొన్నారు.

చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకన్నగౌడ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ పట్టణం, దుప్పలపల్లి రోడ్డుకు కల్లు పారే తాటి చెట్లను తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం ఎక్సైజ్ సుపరిండెంట్ సంతోష్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సుమారు 40 చెట్లుకు పైగా తొలగించారని పేర్కొన్నారు. చెట్లను తొలగించిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఉప్పల గోపాల్, మల్లెబోయిన లింగస్వామి, పల్లె నగేష్, దండంపెల్లి యాదయ్య, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో పోటీకి సిద్ధం

- నాయకులతో గుత్తా అమిత్‌రెడ్డి మాటామంతి



నవతెలంగాణ-చండూరు

పార్టీ ఆదేశిస్తే మునుగోడులో పోటీ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని గుత్తా అమిత్‌రెడ్డి అన్నారు. సోమవారం చండూరులో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు ముడిగ ఎర్రయ్య యాదవ్ ఇంట్లో స్థానిక నాయకులతో కలిసి మాటామంతి నిర్వహించారు. గత ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏంటి? ఏ ప్రాంతంలో ఎన్ని ఓట్లు వచ్చాయి వంటి అనేక విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం తాను పార్టీ కార్యక్రమాలతో సంబంధం లేకుండా ట్రస్టు ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలలోనే పాల్గొంటున్నట్లు వెల్లడించారు. పార్టీ అధిష్టాన నిర్ణయమే తన నిర్ణయం అన్నారు. స్థాని ఆర్యవైశ్య సంఘం నాయకులు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించిన నిధుల గురించి ఆయనను కలిసి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు యువకులు పాల్గొన్నారు.

'తెలంగాణకు దిక్సూచి కేటీఆర్'



నల్లగొండ కలెక్టరేట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణకు దిక్సూచి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ అని జడ్పీ ఛైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి అన్నారు. కేటీఆర్ 47వ పుట్టినరోజు వేడుకలను సోమవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడారు. ఐటీ రంగంలో మేటిగాగా రాష్ట్రం నిలబడిందని, 5 లక్షల ఉద్యోగాలతో యువతకు ఉపాధి కల్పించారని పేర్కొన్నారు. అనంతరం నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి ఐటీ మినిస్టర్ ఎవరు అంటే కేటీఆర్‌ని చూపిస్తున్నారన్నారు. ఆనాడు తారక రామారావు ఎలా పేరు తెచ్చుకున్నాడో నేడు కేటీఆర్ కూడా అలాగే పేరు తెచ్చుకుంటున్నాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, మున్సిపల్ ఛైర్మెన్ మందడి సైదిరెడ్డి, గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ రేగటి మల్లికార్జున రెడ్డి, వివిధ మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలటౌన్



నకిరేకల్

నకిరేకల్ : ఐటీలో హైదరాబాదులో మే టిగా నిలిపిన ఘనత ఐటి, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్‌కు దక్కుతుందని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. సోమవారం కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ గవర్నమెంట్ హాస్పిటల్‌లో డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ జన్మదినోత్సవాలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, మున్సిపల్ ఛైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ ప్రగడపు నవీన్‌రావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల పట్టణ కేంద్రంలో ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్బంగా సోమవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కేక్ కట్ చేసి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. మంత్రి కేటీఆర్ రాష్ట్రానికి అనేక పరిశ్రమలను తీసుకువస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నారని ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ



మిర్యాలగూడ

కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, మేండే సైదులు, గుండెబోయిన సైదులు, పాటి మాధవరెడ్డి, పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, జిట్టా చంద్రకాంత్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, నాయకులు జగిని బిక్షంరెడ్డి, జిట్టా బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మెన్ బైరం బుచ్చయ్య, వైస్ ఛైర్మెన్ కుందూరు వీర కోటిరెడ్డి, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ నల్లమోతు సిద్దార్థ, కౌన్సిలర్లు తిరుమలగిరి వజ్రం, బంటు రమేష్, ఇలియాస్, పార్టీ పట్టణ యువజన ఉపాధ్యక్షులు యరమల్ల దినేష్, నాయకులు శ్రవణ్‌రెడ్డి, వినోద్, మహేష్, గయాజ్, మొబిన్, బాచి, గోపి, సంపత్ మొండికత్తి లింగయ్య, బాలసత్యనారాయణ, శివ తదితరులు పాల్గొన్నారు.

బీసీబంధును ప్రకటించాలి

చిలుకూరు: ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే బీసీబంధును ప్రకటించాలని బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాలి శ్రీనివాస్‌నాయుడు డిమాండ్ చేశారు.సోమవారం మండలంలోని కొండాపురం గ్రామంలో నిర్వహించిన బీసీ సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో జనాభా ప్రతిపాదికన 50శాతం పైగా ఉన్న బీసీ కులానికి బీసీబంధు ప్రకటించకపోవడం బాధాకరమన్నారు.తెలంగాణ ఉద్యమంలో బీసీ సంఘాలు ఎన్నో కార్యక్రమాలు చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి బీసీ సంఘాలు 50 శాతం పోరాటం చేశారన్నారు.తెలంగాణ ఉద్యమంలో కాసోజు శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ కృష్ణయ్య, సిరిపురం యాదయ్య వంటి వారు రాష్ట్రం కోసం ఆత్మబలి దానాలు చేసుకున్నారని తెలిపారు.వారి కోసమైనా బీసీబంధు ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా కార్యదర్శి భాష్యం వంశీయాదవ్ ,పచ్చిపాల రామకృష్ణ, పోలంపల్లి సుధాకర్, రాజుల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

షీ టీమ్స్, సైబర్‌నేరాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని స్థానిక కస్తూర్బా పాఠశాలలో, గాంధీ పాఠశాలలో షీ టీమ్స్, సైబర్ నేరాలపై హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్‌చారి అవగాహన కల్పించారు.మహిళలు,పిల్లల భద్రత,100డయిల్‌గురించి, సోషల్ మీడియా, ఓటీపీఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, టోల్‌ఫ్రీ 1930, సెల్‌ఫోన్ల వల్ల కలిగే నష్టాలు, విద్యార్థులు చెడువ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆటాపాటల ద్వారా విద్యార్థినులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట షీటీం ఏఎస్సై పాండునాయక్, కస్తూర్బాగాంధీ పాఠశాల ఎస్ఓ నాగరాణి, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ సురేష్, నాగయ్య, దామోదర్, కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపయ్య నాగార్జున, కృష్ణ, గురులింగం, విద్యార్థినులు పాల్గొన్నారు.

లచ్చీరాంనాయక్ మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-మద్దిరాల

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు, స్వాతంత్ర్యసమరయోధుడు, భీమిరెడ్డి, మల్లు స్వరాజ్యం సహచరులు గోరంట్ల, చౌళ్లతండా ముద్దుబిడ్డ లచ్చీరాంనాయక్(85) మృతి ఆ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లునాగార్జునరెడ్డి అన్నారు.సోమవారం పార్టీ నాయకులతో కలిసి మృత దేహంపై ఎర్రజెండా కప్పి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లచ్చీరాంనాయక్ చిన్నతనం నుండి ఈ ప్రాంతంలో జరుగుతున్న దొరల దోపిడీకి, వెట్టికి వ్యతిరేకంగా ఈ ప్రాంత ప్రజలను చైతన్యం చేసి సాయుధ పోరాటంలో ముందు నడిచిన వ్యక్తి అని కొనియాడారు.ఆయన మృతి తమపార్టీకే కాకుండా పేద ప్రజలకూ తీరనిలోటన్నారు.ఆయన భౌతికంగా మన దగ్గర లేకున్నా ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం పోరాడుతామన్నారు.నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్నో కష్టనష్టాలకు గురైన పార్టీ జెండాను వీడలేదని విచారం వ్యక్తం చేశారు.ఆయన మృతికి జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి పార్టీ జిల్లా కమిటీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, కోటగోపి, జిల్లా కమిటీసభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, పులుసుసత్యం,మండల కార్యదర్శి భాస్కర్ పాల్గొన్నారు.





లైంగికదాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

మణిపూర్ రాష్ట్రంలో అమానుషంగా కుకీ తెగ మహిళలను నగ్నంగా ఊరేగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి డిమాండ్ చేశారు.లైంగికదాడి జరిపిన ఘటనను నిరసిస్తూ సోమవారం స్థానిక అంజనాపురి కాలనీలో రోడ్డుపై నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఘటన సభ్యసమాజం తల దించుకునేలా ఉందన్నారు.ఈ ఘటనకు ప్రధాని, మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ బాధ్యత వహించాలని కోరారు.వెంటనే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సిట్‌తో దర్యాప్తు చేయించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు కృష్ణవేణి, విజయలక్ష్మి, ప్రేమకుమారి, ప్రతిభ, సీహెచ్.కవిత, బాసాని విప్లవ, ఉపేంద్ర,సంతోష, రజిత, ఉమా,లక్ష్మి, ఉష, గీత తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

- ఆదనపు కలెక్టర్ లోకల్ బాడిస్ పాటిల్ హేమంత కేశవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని ఆదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 59 దరఖాస్తులను" స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్ఓ వెంకటొరెడ్డి, జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు అస్వస్థత

- పట్టించుకోని ప్రిన్సిపాల్

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలోని విద్యార్థినులు సోమవారం అస్వస్థతకు గురయ్యారు.వాంతులు,



విరేచనాలతో బాధపడుతున్న విద్యార్థినులను పాఠశాలలో ఏఎన్ఎం లేకపోవడంతో టీచర్ సాయంతో స్థానిక ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు.ఈ మేరకు డాక్టర్ మమత విద్యార్థినులను పరీక్షించి చికిత్స చేస్తున్నారు.తమకు రెండు రోజులుగా కడుపులో నొప్పి, జ్వరం, విరోచనాలతో బాధపడుతున్నామని, తగ్గకపోవడంతో ఆస్పత్రికి వచ్చామని విద్యార్థినులు వాపోయారు. డాక్టర్ మమత మాట్లాడుతూ.. పాఠశాలలకు చెందిన సుమారు 15 మంది విద్యార్థినులు జ్వరం, విరోచనాలకు గురయ్యారన్నారు.కలుషిత నీళ్లు, ఆహారం వల్ల అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. పిల్లలకు సరైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కనీసం రెండు రోజులుగా అస్వస్థత గురవుతుంటే పాఠశాలకు చెందిన ప్రిన్సిపాల్ దుర్గభవాని పట్టించుకోవడంలేదని, తమ తల్లిదండ్రులకు సమాచారం కూడా ఇవ్వలేదని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ప్రిన్సిపాల్ నిర్లక్ష్య ధోరణి వీడి పిల్లలకు నాణ్యమైన భోజనంతో పాటు మినరల్‌వాటర్‌ను అందించాలని గురుకుల పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.పేద గిరిజన విద్యార్థినిల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.



రహదారికి తాత్కాలిక మరమ్మతులు

- నవతెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సోమవారం నవతెలంగాణ దినపత్రికలో 'అప్పుడు అలా...! ఇప్పుడిలా...!"శీర్షికతో క్వారీ యొక్క కంకర, డస్ట్ లారిలతో రహదారి ధ్వంసమవుతుందని ప్రచురితమైన కథనానికి సంబంధిత క్వారీ సిబ్బంది స్పందించి రహదారికి తాత్కాలిక మరమ్మతులు నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై ఏర్పడిన గుంతలను క్వారీ డస్ట్, కంకర, రోబో సాండ్‌తో నింపి గుంతలను పూడ్చారు.కాగా వాహనదారులు కాలపరిమితి ముగిసిన రహదారిస్థానంలో నూతన రహదారి నిర్మించి తమకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

మంత్రిగారూ... పార్కు ఎక్కడా.?

నవతెలంగాణ నేరేడుచర్ల

సాక్షాత్తు రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్‌రాష్ట్ర వర్కింగ్, ప్రెసిడెంట్ కేటీఆర్ నేరేడుచర్లలో పార్కుకు శంకుస్థాపన చేస్తే నేటికీ అతీగతీ లేకుండా పోయిందని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్ ఎద్దేవా చేశారు.సోమవారం నేరేడుచర్లలోని మంత్రి శంకుస్థాపన చేసి, పిచ్చి మొక్కలతో నిండిపోయిన స్థలాన్ని ఆయన ఆ పార్టీ సభ్యులతో సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1.07 ఎకరాల స్థలంలో స్వయానా మంత్రికి వచ్చి శంకుస్థాపన చేయగా అందులో నుంచి తొమ్మిది గుంటల స్థలం మాయమైందన్నారు.ఇప్పుడు కేవలం 38 గుంటలు మాత్రమే మిగిలిందని, ఆ 9 గుంటలు ఏమైందని ప్రశ్నించారు.9ఏండ్లకాలంలో ఉమ్మడి నేరేడుచర్ల మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా ఎందుకు నిర్మించలేదన్నారు.పార్కు శంకుస్థాపనలో ప్రతిపక్ష పార్టీ చెందిన ఎంపీ కూడా పాల్గొన్నారని, ఆయన కూడా ఎందుకు మౌనం వహించారో ప్రజలకు వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు మొండెం రమణ, మండల అధ్యక్షులు



తకెళ్ల నాగార్జున, కన్వీనర్ పెదపంగ సురేష్‌బాబు, మండల ఉపాధ్యక్షులు లోడంగి గోవర్ధన్‌యాదవ్, రావుల స్వరూప్‌రావు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పిలుపునిచ్చారు.సోమవారం రైతులకు ఉచిత కరెంట్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖర్ని నిరసిస్తూ మండలంలోని చిమిర్యాల రైతు వేదికపరిధిలోని రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతాంగాన్ని ఆగం చేసిందే ఆ పార్టీ దుష్టపాలన, వారి పాలనలో సాగునీరు కాదు కదా, కనీసం తాంగేందుకు కూడా నీళ్ళు లేని దుస్థితి అన్నారు. కరెంటు కష్టాలు అన్నీ ఇన్నీ కావన్నారు.వారి పాలనలో అంతా రైతు ఆత్మహత్యలేనన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవితరాధారెడ్డి, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారిశేషు, వైస్‌ఎంపీపీ మల్లెలరాణి బ్రహ్మయ్య, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ ముత్తావరపు రమేష్, కూచిపూడితండా సర్పంచ్ సైదా, ఎంపీటీసీలు కలకొండ సౌజన్య బాలకృష్ణ, శంకర శెట్టి కోటేశ్వరరావు, యరమాల క్రాంతి, బీఆర్ఎస్ నాయకులు సాధినేని అప్పారావు,జబ్బార్, గడిపూడి శ్రీకాంత్, బెంజిమెన్, మల్లెల పుల్లయ్య, వీరబాబు పాల్గొన్నారు.



సోమయ్య మృతి బాధాకరం

నవతెలంగాణ-మద్దిరాల

ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో నెల్లుట్ల సోమయ్య మృతి చెందడం బాధాకరమని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ వాణీ శ్రీకాంత్‌రాజ్ అన్నారు.సోమవారం ఆయన సోమయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.మృతుని కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ మండలఅధ్యక్షుడు తన్నీరుమహేష్, తునికి బద్రి, దువ్వగిరి, కొండమధు, ఆచారి, సురేష్, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

దళితునిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఒంగోలు జిల్లాలో ఎస్సీ కులానికి చెందిన దళిత యువకున్ని కొంతమంది యువకులు ఇష్టం వచ్చినటువంటి విధంగా కొట్టి ఆపై అతనిపై మూత్రం పోసి తాగమని హింసించారని, నిందితులపై చర్యలు తీసుకోవాలని పీవీ రావు మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు పోతుల జ్ఞానయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఇటువంటి వికృత ఆనందం పొందే వారిపై ఏపీ ప్రభుత్వం, ఒంగోలు పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు.

యూత్‌కు ఐకాన్‌గా మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-కోదాడరూరల్

రాజకీయాల్లోకి రావాలనుకునే యూత్‌కు రాష్ట్ర పురపాలక, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ఐకాన్‌గా మారారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని సీపీఎస్‌కే పాఠశాల ఆవరణలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి కేటీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.విద్యార్థులకు నోట్‌బుక్స్,పెన్నులు, బ్రెడ్స్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు.అనంతరం సాయిబాబా గుడిలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు చందనాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ వెంపటి పద్మ మధుసూదన్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యబాబు, బీఆర్ఎస్ నాయకులు నయీమ్, కుక్కడపుబాబు, కౌన్సిలర్లు ఒంటిపులి రమా శ్రీనివాస్, కోట మధుసూదన్, మేదర లలిత, మైస రమేష్, అపర్ణ వెంకట్, జ్యోతి శ్రీనివాసయాదవ్, గుండెలసూర్యనారాయణ,ఖాజా ఖదీర్, చింతల నగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు సంపేట ఉపేందర్, నెమ్మాది దేవమణి,సత్యవతి, గంధం పాండు,వీరస్వామి,పోటురంగారావు, బత్తులఉపేందర్, గంధంరాము, ఆలేటి సత్యనారాయణ, వేలాద్రి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.కేటీఆర్ అనే అక్షరమాల లాగా విద్యార్థులు కూర్చుని వినూత్న రీతిలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి మాట్లాడారు. నూతన ఆవిష్కరణలతో ప్రజలకు సుపరిపాలన దరిచేర్చే రాజనీతజ్ఞుడు ఆధునిక సంస్కరణ వాదిగా అపర చాణిక్యుడుగా నిరంతరం శ్రమిస్తూ రాష్ట్రంలో విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ భవిష్యత్ ధ్రువతారగా వెలుగుతున్నారన్నారు.విద్యార్థుల సమక్షంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ సలహాదారులు పోతుగంటి నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, కళాశాల అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మునగాల

మునగాల గ్రామానికి చెందిన లంజపల్లి మధు కుమారుడు ఉదయ్ కిరణ్ అనారోగ్యానికి గురై ఆకస్మిక మరణం చెందారు.విషయాన్ని తెలుసుకున్న మధు స్నేహితులు సోమవారం వారి కుటుంబానికి రూ.18500 ఆర్థికసాయం అందజేశారు.ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న ఉదయ్‌కిరణ్ అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై మృతి చెందడం బాధాకరమని స్నేహితులు ఆవేదన వ్యక్తం చేశారు.ఉదయ్‌కిరణ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరనిలోటన్నారు.ఈ కార్యక్రమంలో కోదాటి శ్రీనివాస్,శెట్టిగిరి,బోనాల వెంకన్న,రుద్ర నాగేశ్వరావు,ఎల్‌పీ రామయ్య, సీహెచ్.ముత్తయ్య, నెమ్మాదినాగేశ్వరరావు,బండారు నారాయణ,చిల్లంచర్ల నాగరాజు, వెంకటేశ్వర్లు, మాధవరావు,జహంగీర్,జీడిమెట్ల కళ్యాణి,శ్రీజిత్, ఫణి రాజశేఖర్, పాల్గొన్నారు.



కొత్తకార్డులు రెన్యువల్ కావడం లేదు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

మీసేవ కేంద్రాల వద్ద భవన, ఇతర నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిగణలోకి తీసుకొని వెల్ఫేర్ బోర్డు అధికారులు సమస్యలను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ అనుబంధం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ కోరారు. సోమవారం కార్మికుల తదితర సమస్యల పరిష్కారానికై అదనపు కలెక్టర్ హేమంత్ పటేల్‌కు, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కే.మంజుల, ఏఎల్‌వో రాజుకు వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణ రంగంలో పనిచేస్తున్న 54 వృత్తుల కార్మికులు ఉన్నారన్నారు.వీరిలో తాపీ మేస్త్రీలు కూలీలకు పెయింటింగ్, సిమెంట్ బ్రిక్స్ తయారీ, ఇటుక తయారీ కార్మికుల చేతి వేళ్ళు ఎక్కువగా అరిగిపోవడంతో మీసేవ కేంద్రాల్లో నూతన బయోమెట్రిక్ (వేలిముద్ర నమోదు) విధానాన్ని ప్రవేశపెట్టడంతో తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి లో నూతనంగా పేరు నమోదు చేసుకోవడానికి లేదా రెన్యువల్ చేసే క్రమంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.వీరికి బయోమెట్రిక్ సిస్టంతో పాటు కంటి పరిశీలనతో రెన్యువల్ నూతన నమోదు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు.నెల రోజులుగా రెన్యువల్ కాక ఇబ్బంది పడుతున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెడ్.సుజాత, జిల్లా కమిటీ సభ్యులు మాగి లింగయ్య, యల్క రమేష్‌గౌడ్, జెడ్.బాలశౌరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సోమమ్మ, నర్సయ్య, తదితరులు ఉన్నారు.

డీ.కొత్తపల్లి సర్పంచ్‌కు పితృవియోగం

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని డీ.కొత్తపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ యానాల నర్సింహారెడ్డి తండ్రి యానాల రవీందర్‌రెడ్డి (60) సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించారు.ఆయన భౌతికయానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కలెట్లపల్లి ఉప్పలయ్య పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగానిఅంబయ్య, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ యారాలరాంరెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు కూరం వెంకన్న, దోమల బాలమల్లు,తరాల ఆంజనేయులు, ఈదుల కిరణ్‌కుమార్,చిల్లర చంద్రమౌళి, మంచినీళ్ల మహేందర్, సంపేట అశోక్, మల్యాల అశోక్, కుంభం కర్నాకర్, తదితరులు పాల్గొన్నారు.



కుమారుడు చనిపోయాడని... సాయి శ్రీ ఆస్పత్రి ముందు ఆందోళన

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులోని సాయి శ్రీ ఆస్పత్రి ముందు తన కుమారుడు చనిపోయాడని బంధువులు సోమవారం ఆందోళన చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నడిగూడెం మండలం కోదండరాంపురం గ్రామానికి చెందిన శ్రీకాంత్(25) కాళ్ళ వాపులు రావడంతో పట్టణంలోని సాయి శ్రీ ఆసుపత్రిలో కొన్ని రోజులుగా చూయిస్తున్నారు. సోమవారం కూడా ఆస్పత్రిలో చూపించుకొని టాబ్లెట్లు తీసుకుని ఇంటికి వెళ్లారు.మధ్యాహ్నం సమయంలో టాబ్లెట్లు వేసుకున్నాక గురక మాదిరిగా రావడంతో ఆస్పత్రికి తీసుకొచ్చారు.అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

రైతులకు లాభాలను పెంచుకోవడంలో సహాయపడుతున్న గోద్రెజ్ ఆగ్రోవెట్ పీవైఎన్‌ఏ

నవతెలంగాణ-నల్లగొండ

గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్, క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ కంపెనీ పీవైఎస్‌ఏ బ్రాండ్ ఉత్పత్తులు పత్తి రైతులకు ఎకరాకు అయ్యే సాగు ఖర్చును గణనీయంగా తగ్గించడంలో సహాయపడతాయని పేర్కొంది. ఈసందర్భంగా జీఏవీఎల్, క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్, సీఈఓ రాజవేలు ఎన్ కె మాట్లాడుతూ... జీఏవీఎల్ వద్ద తాము పర్యావరణ అనుకూల పత్తి ఉత్పత్తి పద్ధతులను ప్రోత్సహిస్తూ వ్యవసాయ ఉత్పాదకత, లాభదాయకతను మెరుగు పరచడానికి కట్టుబడి ఉన్నామన్నారు. తమ పీవైఎస్‌ఏ బ్రాండ్ ఉత్పత్తులు పత్తి రైతులకు గణనీయంగా ఖర్చును తగ్గిస్తున్నాయన్నారు. తద్వారా వారి ఆర్థిక విజయానికి సహకరించడం తాము గౌరవంగా భావిస్తున్నామన్నారు. భారతీయ రైతుల జీవనోపాధిని పెంచడమే తమ అంతిమ లక్ష్యం కాబట్టి, పీవైఎస్‌ఏ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో కింద కొత్త సాంకేతికతలను పరిచయం చేయడానికి, కొత్త మిశ్రమాలు, సూత్రీకరణలను ఆవిష్కరించడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. పీవైఎస్‌ఏ బ్రాండ్ విజయానికి 15 సహ- బ్రాండెడ్ కంపెనీలు, బహుళజాతి సంస్థలు, భారతీయ కంపెనీలతో కూడిన వ్యూహాత్మక భాగస్వామ్యం కారణమని చెప్పవచ్చన్నారు. పీవైఎస్‌ఏ బ్రాండింగ్ నాణ్యత నియంత్రణను నిర్ధారిస్తుందన్నారు. గోద్రెజ్, దాని సహ-మార్కెటర్ల మధ్య సహకారాన్ని మరింత పటిష్టం చేస్తూ రైతుల మధ్య నమ్మకాన్ని కలిగిస్తుందని ఆయన చెప్పారు.

పుల్లమ్మకు నివాళులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన తమ్మరబోయిన మాధవరావు తల్లి తమ్మరబోయిన పుల్లమ్మ సోమవారం మృతి చెందగా ఆమె మృతదేహానికి కాంగ్రెస్ మండలఅధ్యక్షులు తూముల సురేష్‌రావు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె కుటుంబసభ్యులకు పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు.నివాళులర్పించిన వారిలో సర్పంచ్ షేక్ షరీఫుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



నెల్లుట్ల రాజును పరామర్శించిన మండల జర్నలిస్టులు

నవతెలంగాణ-తిరుమలగిరి

నవతెలంగాణ తిరుమలగిరి విలేకరి నెల్లుట్ల రాజు తండ్రి నెల్లుట్ల సోమయ్య వారం రోజుల కింద విద్యుద్ఘాతంతో మృతి చెందగా సోమవారం మద్దిరాల మండలకేంద్రంలోని తన స్వగృహంలో రాజును మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య తో పాటు తిరుమలగిరి మండల జర్నలిస్టులు పరామర్శించారు.మృతుని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బైరబోయిన వెంకటేశ్వర్లు, మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు నిమ్మల వీరాస్వామిగౌడ్,కొమ్ము ప్రవీణ్,కోశాధికారి బాకి శ్రీనివాస్, గౌరవఅధ్యక్షులు పోరెళ్ళలక్ష్మయ్య,ఉపాధ్యక్షులు నిర్మలబాలకృష్ణ, ఉడుగు సుధాకర్,వంగూరి లింగయ్య, చిలుకల ప్రకాష్‌యాదవ్,రాములునాయక్,ఫత్తేపురం సుధాకర్, షేక్‌చాంద్‌పాషా, రాజుసోదరులు నవీన్,నటరాజు పాల్గొన్నారు.

నల్లగొండ నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలని ఆర్ఎంకు వినతి

నవతెలంగాణ -మోత్కూర్

నల్లగొండ నుంచి మోత్కూరు కు వచ్చే నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆర్టీసీ నల్లగొండ కార్యాలయంలో రీజినల్ మేనేజర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 25 ఏళ్లుగా నార్కట్ పల్లి డిపో నుంచి మోత్కూర్‌కు ఈ బస్సు నడుస్తుందని, రాత్రి 8 గంటలకు బయలుదేరి మోత్కూరు కు 9.30కి వచ్చి నైట్ హాల్ట్ చేసి తిరిగి ఉదయం 5.30 గంటలకు ఇక్కడి నుంచి నల్లగొండకు వెళ్లేదని తెలిపారు. మోత్కూరు నైట్ హాల్ట్ బస్సును రద్దు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, దీక్షిత్, సోము యాదవ్ పాల్గొన్నారు.

కేంద్ర పరిశీలకుల పర్యటన



నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

కేంద్ర స్వచ్ఛ సర్వేక్షన్ పరిశీలకులు సోమవారం మండలంలోని నారాయణపురం,సర్వేలు గ్రామాల్లో పర్యటించారు. నారాయణపురం లో వినీత,సర్వేల్ లో ప్రవళిక ఆధ్వర్యంలో పర్యాటక బృందం స్వచ్ఛత కార్యక్రమాలు, గ్రామ పంచాయతీ కార్యాలయం, అంగన్వాడీ కేంద్రం,ఆరోగ్య కేంద్రం,ప్రార్థన స్థలం,పాఠశాల,వ్యక్తిగత మరుగుదొడ్లు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆవుల రాములు, ఎంపీవో నర్సింహారావు,డివిజనల్ పంచాయతీ అధికారి సాధన,సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి, కట్టెల బిక్షపతి కార్యదర్శులు నరేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

మణిపూర్ రాష్ట్రంలో గిరిజన తెగల మధ్య జరుగుతున్న ఘర్షణలను ఆపకుండా నిర్లక్ష్యం చేస్తున్న ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే బర్తరఫ్ చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం మండలంలోని పుట్టపాక గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో మెహతి కుకీ అనే రెండు గిరిజన తెగల మధ్య రెండునెలలుగా ఘర్షణలు జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్రం తాత్సారం చేయడం సరికాదన్నారు. ప్రధానమంత్రి మోడీ వెంటనే చర్యలు తీసుకుని ఘర్షణలను నివారించాలన్నారు. కుకీలపై జరుగుతున్న దాడులను ఆపాలన్నారు. గిరిజన యువతులను వివస్త్రలను చేసి వారిపై అగత్యానికి పాల్పడిన దుండగులను శిక్షించాలన్నారు. పాఠశాల విద్యను మెరుగుపరచడంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. బడికి తాళం వేయడానికి,ఊడ్చడానికి అవసరమున్న సిబ్బందిని నియమించకుండా జీపీలకు అప్పజెప్పడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి మొండి వైఖరిని వీడాలన్నారు. పాఠశాలలకు స్వీపర్లను విద్యాశాఖ ద్వార నియామకాలు చేపట్టాలన్నారు. వీఆర్ఏలను వివిధ శాఖల్లో సర్దుబాటు చేస్తామని చెప్తున్న ప్రభుత్వం విద్యా అర్హతలను బట్టి ప్రభుత్వ పాఠశాలలకు రికార్డు అసిస్టెంట్లుగా,స్వీపర్లుగా నియమించాలన్నారు. మన ఊరి మనబడి కార్యక్రమం కింద 9123 స్కూళ్లలో 12 రకాల అభివృద్ధి పనులు చేస్తామని చెప్పిన ప్రభుత్వం 1400 స్కూలల్లో కూడా పూర్తి చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. 2017నుండి ఉపాధ్యాయ నియామకాల చేపట్టడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు.2014 లో ఉపాధ్యాయ సంఘాలతో మీటింగ్ పెట్టిన ముఖ్యమంత్రి అందరి పిల్లలు ఒకే స్కూల్లో చదవాలి అందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేస్తుందని చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు.ప్రభుత్వ బడులను బాగు చేయకుండా పిల్లలు రావాలంటే ఎట్లా వస్తారని ప్రశ్నించారు.ఎంఈఓ లు లేక పాఠశాలలు తనిఖీ చేసే దిక్కు లేదన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సర్కారు బడులను మార్చాలన్నారు. ఆయన వెంట సీపీఐ(ఎం) భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్,మండల కార్యదర్శి దొడ యాదిరెడ్డి ఉన్నారు.

పట్టాలున్న స్థలాలకు పొజిషన్ చూపించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట గొలనుకొండ గ్రామస్తుల ధర్నా



నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలంలోని గోలనుకొండ గ్రామంలో పట్టా సర్టిఫికెట్లు ఉన్న 179 మందికి పొజిషన్ చూపించాలని, ప్లాట్ల స్థలం ఆక్రమించుకున్న రెండున్నర ఎకరాల భూమిని తిరిగి అప్పజెప్పాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని గొలనుకొండ గ్రామానికి చెందిన ప్లాట్ల సాధన కమిటీ, సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఇండ్లు లేని పేదలందరికీ అప్పటి ప్రభుత్వంగొలనుకొండ గ్రామంలో సర్వే నెంబరు 42,272 లోని 10,20 ఎకరాల భూమిని పేదలందరికీ 212 ప్లాట్లను చేసి 179 మంది లబ్దిదారులకు పంపిణీ చేసిందన్నారు. ఆనాడు పేదలు ఆ ప్రాంతంలో ఇండ్లు నిర్మాణం చేసుకోవడానికి ఉండడానికిమౌలిక వసతులు లేకపోవడంతోఇండ్లనిర్మాణం చేసుకోలేదన్నారు. ఐదేండ్ల క్రితం ఇలా పట్టాలు ఉన్న పేదలంతా భూమి మీదికి వెళ్లి గుడిసెలు నిర్మాణం చేసుకోగా, కొంతమంది తప్పుడు పద్ధతులతో అధికారాన్ని ఉపయోగించి ఇండ్ల స్థలాల మీదికి పోకుండా పేదలను అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాదారులు పలుమార్లు మండలం నుండి జిల్లా స్థాయి వరకు అధికారులకు ప్రజాప్రతినిధులకు స్థానిక శాసన సభ్యురాలు గొంగిడి సునీతకు మొరపెట్టుకున్నప్పటికీ సమస్య పరిష్కారం చేయకపోగా, పట్టాలు కలిగిన పేదలపైనిర్బంధాన్ని ప్రయోగించారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఇల్లు లేని ప్రతి పేదవానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పినప్పటికీ పట్టా సర్టిఫికెట్ ఉన్న పేదలకు ఎందుకు ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు ,ఎమ్మెల్యే స్పందించి ఇంటి స్థలం పొజిషన్ చూపించాలని, , లబ్దిదారులపై కేసులను ఎత్తివేయాలని , ఒకే కులంలో కుల బహిష్కరణ చేసిన దానిని విరమించుకునే విధంగా కలెక్టర్, డీసీపీ జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్లాట్ల సాధన పోరాట కమిటీ కన్వీనర్ తీగల వెంకటేష్, కోకన్వీనర్ బోడా హనుమంతు, శ్రామిక మహిళా కన్వీనర్ బోడభాగ్య , ఆ పార్టీ మండల కార్యదర్శి దుపటి వెంకటేష్, బొమ్మకటి లక్ష్మీనారాయణ , సంగీరాజు,వ్యకాస మండల కార్యదర్శి జూకంటి పౌల్, వార్డు సభ్యులు తీగల లక్ష్మీ, బైరపాక రవి, చిట్యాల సుధాకర్, మద్య బోయిన ఉప్పలయ్య, ఎంకర్ల లక్ష్మీ, బందారపు అమృత, తండా యాదగిరి, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడుగు శంకరయ్య



నవతెలంగాణ -రామన్నపేట

నేత కార్మికులు నేసిన చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ లేక ఇబ్బంది పడుతున్నందున నేత కార్మికుల వద్ద నిల్వ ఉన్న వస్త్రరాలను వెంటనే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడుగు శంకరయ్య ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలో చేనేత కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాలలో మాస్టర్ వివర్స్ వద్ద నిల్వ ఉన్న కోట్లాది రూపాయల విలువ కలిగిన, పట్టు, కాటన్ వస్త్రాల కొనుగోళ్లు లేక సరైన మార్కెట్ సౌకర్యం లేక, కార్మికులకు పని కల్పించలేని పరిస్థితిలో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానివి మాటలే తప్ప చేతలు లేవని విమర్శించారు. మునుగోడు ఎన్నికల సందర్భంగా చేనేత కార్మికులకు ఇస్తున్న, యారన్ సబ్సిడీ, నగదు బదిలీ, చేనేత బీమా, 75 సంవత్సరాలు పెంపు, హామీలు అమలు చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు జరిపించి, వాటి బలోపేతానికి ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయింపులు చేయాలని కోరారు. గృహ లక్ష్మి పథకం ద్వారా చేనేత కార్మికులకు హౌజ్ కం వర్క్ షేడ్ నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు మంజూరు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా కమిటీ సభ్యులు మిరియాల భాస్కర్, ముషం నరహరి, గంజి అశోక్, ఏలూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఆమె 31 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో రెవిన్యూ శాఖ 16, జిల్లా పంచాయతీ అధికారి 6, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 2, ఎస్సీ కార్పొరేషన్ 3, ఎక్సైజ్ శాఖ, విద్యుత్ శాఖ, జిల్లా పరిషత్, చేనేత శాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టరు ఎ భాస్కరరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగలక్ష్మి, కలెక్టరేటు సూరింటెండెంట్ రామ్మూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాతృభూమి సేవాసమితి ఆధ్వర్యంలో..

కేటీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సోమవారం రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పట్టణంలోని సాయిగుడంలో ఎన్ఆర్ఐ, మాతృభూమి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, కృష్ణకాంత్ తేజ , తల్లిదండ్రులు శోభ ఆంజనేయులు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రి ప్రాంగణంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మనిచ్చిన ఎనిమిది మంది బాలింతలకు11 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మాట్లాడుతూ కేటీఆర్ జన్మదిన వేడుకలు జరపడం, మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. ఆహ్వానితులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ , వైస్‌చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్,పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య,వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం,మార్కెట్ డైరెక్టర్లు కుండే సంపత్, పత్తి వెంకటేష్, మాతృభూమి సేవా సమితి సభ్యులు పుట్ట పవన్, కుండే మల్లేశం, బీఆర్ఎస్ నాయకులు కొండ చంద్రారెడ్డి,బీజాని బాలరాజు , మైల శ్రీశైలం, చింతకాయల అంజయ్య, వుదరి రాములు, బైరి మహేందర్, వెంకటేష్ ,బండి శ్రీనివాస్ ,సంగి స్వామి, గడిపే యాదగిరి, భీముగాని వెంకటేష్, నరసయ్య,మల్లేశు, నాగరాజు, రవి, కృష్ణ ,సూరి తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో పరిస్థితిని అదుపుచేయడంలో బీజేపీ ప్రభుత్వం విఫలం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్



చౌటుప్పల్

నవతెలంగాణ-చౌటుప్పల్

మణిపూర్‌లో పరిస్థితిని అదుపుచేయడంలో డబుల్ ఇంజన్ల బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ విమర్శించారు. మణిపూర్ రాష్ట్రంలో కాంగ్ పోక్సీ జిల్లాలో కుకీ గిరిజన తెగకు చెందిన ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై లైంగిక దాడికి పాల్పడి, ఇద్దరినీ దారుణంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ సోమవారం సీపీఐ(ఎం) మున్సిపల్ కమిటీ, సీఐటీయు ఆధ్వర్యంలో పట్టణకేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జహంగీర్ హాజరై మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో 80 రోజులుగా దుండగులు స్వైరవిహారం చేస్తూ మహిళలను నగ్నంగా వివస్త్రను చేసి లైంగిక దాడికి పాల్పడి హత్యచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. దీంతో దేశంలో పరిస్థితి ఎంత దిగజారిందో అర్థమవుతుందన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న నగ్న ఊరేగింపులు, అత్యాచారాలు, హత్యలు, మతఘర్షణలకు కేంద్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేసి అక్కడ శాంతిని నెలకొల్పాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్,మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, నాయకులు ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, ఎర్ర ఊషయ్య,



చౌటుప్పల్

భావండ్లపల్లి స్వామి, దేప రాజు, దాడి సురేందర్‌రెడ్డి, బొడ్డు అంజిరెడ్డి, జక్కిడి గోపాల్‌రెడ్డి, ఆకుల యాదమ్మ, జాజుల అనసూయ, నెల్లికంటి నర్సింహా, కలకుంట్ల శివకుమార్, గుణమోని స్వామి పాల్గొన్నారు.

లైంగిక దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి

మణిపూర్‌లోని కాంగ్ పోక్సీ జిల్లాలో కుకీ తెగకు చెందిన ఇద్దరు ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి లైంగిక దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి డిమాండ్‌చేశారు. సోమవారం పట్టణకేంద్రంలో ఐద్వా పట్టణకమిటీ ఆధ్వర్యంలో మహిళలు నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా రామేశ్వరి మాట్లాడుతూ ఎంతో మంది మహిళలు లైంగిక దాడులు, వేదింపులకు గురవుతూనే ఉన్నారని తెలిపారు. మహిళలకు రక్షణగా ఏ చట్టాలూ, న్యాయాలూ నిలబడడం లేదన్నారు. ప్రజలంతా తమ హక్కుల రక్షణ కోసం ముందుకు రావాలన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న సంఘటనలు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు దొడ్డ ఆండాలు, నాయకురాళ్లు మేకల సుజాత,



ఆలేరుటౌన్

భారతమ్మ, అనిత, లలిత, గడ్డం పద్మశ్రీ, పార్వతమ్మ, లక్ష్మీ, గజం ధనమ్మ, లాస్య పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

మణిపూర్‌లో జరిగిన ఘటనకు నిరసనగా నిందితులను నడి రోడ్డుపై ఉరి తీయాలని డిమాండ్‌చేస్తూ సోమవారం పట్టణకేంద్రంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి దిష్టిబొమ్మను దగ్ధంచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి భీమనపల్లి శివ, రాచకొండ భార్గవ్, నవీన్, శ్రావణ్, దిలీప్, శ్రీధర్, సాయి, ముజాహిద్, భరత్, ఓంకార్ పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన దేశానికిసిగ్గుచేటు

సీపీఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ

భువనగిరి : మణిపూర్‌లో మహిళలపై లైంగికదాడికి పాల్పడి, నగ్నంగా ఊరేగించిన ఘటన దేశానికి సిగ్గుచేటు అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ అన్నారు. సోమవారం స్థానిక బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆ రాష్ట్ర సీఎం బీన్ సింగ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఈ ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి , ప్రధానమంత్రి తాము తీవ్రంగా బాధపడుతున్నామంటూ ముసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. మణిపూర్‌లో ఇండ్లు, ఆస్తులు కోల్పోయి దారుణమైన హింసను అనుభవిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కమిటీ సభ్యులు బందెల ఎల్లయ్య, కోటగిరి వీరబ్రహ్మం, పాలడుగు రవి, సంతోష్, జానీ బాబా, నరేందర్ సింగ్, ఖాదర్ పాల్గొన్నారు.

రామన్నపేట : మణిపూర్ రాష్ట్రంలోని ఆదివాసి మహిళలను వివస్త్రులను చేసి ఊరేగించిన ఉన్మాదులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సుభాష్ సెంటర్ లో ఆ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రం మణిపూర్ లో గత కొన్నిరోజులుగా మారణహోమం జరుగుతుంటే ప్రధాని



రామన్నపేట

నరేంద్రమోడి మౌనం వహించడం దేనికి నిదర్శనమన్నారు. బీజేపీకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఘటనకు బాధ్యత వహించి, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కార్యదర్శివర్గ సభ్యులు గాదె నరేందర్, యాదాసు యాదయ్య, మండల కమిటి సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, పిట్టల శ్రీనివాస్, ఎర్ర రవిందర్, మూషం నరహరి, మునికుంట్ల లెనిన్, బావండ్లపల్లి సత్యం, శానగొండ వెంకటేశ్వర్లు, కూనూరు గణేష్, గంటెపాక శ్రీకృష్ణ, గంజి అశోక్, రాసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐలూ ఆధ్వర్యంలో..

కొన్ని నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అమానుష్యాన్ని, అల్లర్లను, మహిళలపై జరిగిన అత్యాచారాల దుర్ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి చర్యలు కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. ఐలు ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో కూడా ఇటువంటి దురదృష్టకర దుర్ఘటనలు జరగడం సిగ్గుచేటని, మహిళల పట్ల రోజురోజుకు హత్యాచారాలు హత్యలు



భువనగిరిరూరల్

పెరిగిపోతున్నాయని, సభ్య సమాజం తలదించుకునే విధమైన ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వంచ జగతయ్య, యాదాసు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ :మణిపూర్‌లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నరసింహ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హనుమపురం వడ పర్తి గ్రామంలో ప్రధాన చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ హింసాత్మక ఘటనలకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేయాలని ,దోషులను శిక్షించి ,బాధితులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు మోటే ఎల్లయ్య ,పాండాల మైసయ్య రాగాల రాజేశ్వర్ , రంగ నారాయణ ,దుర్గం నరసింహ ,సేవర్తి బాల నరసింహ ,పి భాగ్యమ్మ ,జే పద్మ, ఎస్ కవిత ,ఎస్కే షానూర్ బి ,ఎం ఐలమ్మ రాజేశ్వరి, కవిత ,అర్చన పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: మణిపూర్ ఘటన దుర్మార్గులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బస్టాండ్ వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో మూడు నెలలుగా గృహ దహనాలు, మానభంగాలు,మహిళలపై ఆకృత్యాలు రోజుకి పెరిగిపోతున్నప్పటికీ అక్కడి రాష్ట్ర బీజేపీ ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మణిపూర్ బీజేపీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూపట్టణ కన్వీనర్‌మొరిగాడి రమేష్, మొరిగాడి మహేష్, కాసులనరేష్, రైతు సంఘం నాయకులు



భువనగిరి

గనగాని మల్లేశం, డీవైఎఫ్ఐ నాయకులు వడ్డేమాన్ విప్లవ్, ఎండి.మతిన్ ,ఘనగాని రాజు, కూరెళ్ళ రవి, ఎర్ర రాజు ,బోడ హనుమంతు, అంజయ్య, నిడికొండ వాలి, దండు ఐలయ్య, గాడి పెల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ రాష్టంలో క్రైస్తవులపై, మహిళలపై జరుగుతున్న పాశవిక దాడులను ఆపాలని ప్రజాస్వామ్యంను కాపాడాలని కోరుతూ ఆలేరు నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్, తెలంగాణ క్రిస్టియన్ సేవాసమితి ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో శ్రీ కనకదుర్గ ఆలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు శాంతి ర్యాలీనిర్వహించారు. అనంతరం తహశీల్దారు రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. టీపీసీసీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బంద్రు శోభారాణి, జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇజస్ హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు, మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మినారాయణ, రెవ, ఇస్సాక్, జె. పిటర్ బాబు,జే. జాన్,.సుధాకర్ రావు, పాల్ రెడ్డి, కే.ప్రభుదాసు, క్రిస్టపర్, పి.సుదాకర్, పీ.సత్యం,జాన్ క్రిష్టాఫర్,ఏలీయా, ఉదయ్ భాస్కర్,జోసఫ్,జొబ్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ: మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింస మహిళలపై దాడులు, హత్యల నివారణలో పూర్తిగా వైఫల్యం



మోత్కూరు

చెందిన మణిపూర్ రాష్ట్ర బీజేపీ ముఖ్యమంత్రి బీరన్ సింగ్ వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం డిమాండ్ చేశారు. సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. గిరిజన మహిళలపై అఘాయిత్యానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో జరుగుతున్న సంఘటనలపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, కందడి సత్తిరెడ్డి,బుగ్గ చంద్రమౌళి, కవిడే సురేష్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,నాయకులు పల్సం స్వామి,రాధారపు మల్లేశం,దండెం నర్సిరెడ్డి, వేముల లక్ష్మయ్య,చేగురి నగేష్,కందగట్ల సాయిరెడ్డి, సల్ల ఐలయ్య,దయ్యాల మల్లేశం,ఎడవల్లి ఎల్లమయ్య,తాళ్ల సత్యం పెద్దగోని భీమరాజు, బుగ్గ మల్లేశం,వేముల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్ : మతోన్మాదానికి మణిపూర్ ఘటన పరాకాష్ట అని, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మణిపూర్ లో గిరిజన మహిళలపై జరుగుతున్న వరుస అఘాయిత్యాలను నిరసిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పాలడుగు గ్రామంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం



బీబీనగర్

చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ లో శాంతినెలకొనేలా ప్రధాని మోడీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, గ్రామశాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, కొంపల్లి గంగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : పంచాయతీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె సోమవారం 19 రోజుకు చేరుకుంది. పంచాయతీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పోచంపల్లి రోడ్డులో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ ,కార్మికుల రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, నాయకులు పాశం బాలయ్య, మందు యాదగిరి, సిలివేరి రమేష్, వంగూరి బాలరాజు, ఎరుకల లావణ్య, బుయ్య సునీత, మానస, హేమలత, రాజేశ్వరిపాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె



ఆలేరులో...

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం పట్టణ కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్ర రెడ్డి, ప్రసాదం విష్ణు మాట్లాడుతూ ప్రభుత్వం కనీస వేతనాలజీవోలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు చాన్ పాషా లింగస్వామి ఉపేందర్ బాబు శారద.శంకర్ స్వామి పద్మ. నరసింహ రాణి శైలజ యాదమ్మ రామచంద్రం నరేష్ లాక్ష్మమ్మ శశికళ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ముందు చేస్తున్న సమ్మె సోమవారానికి 19 రోజులకు చేరుకుంది. కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మండల కార్యదర్శి రెడ్డబోయిన ఐలయ్య, శంకర్, మల్లేష్, నాగయ్య, అనిత, అండలు, లక్ష్మిలు పాల్గొన్నారు.

బీబీనగర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటే సమ్మె ఉధృతం చేస్తామని, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సందెల రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, సోమవారం నాడు మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులతో కలిసి సమ్మె శిబిరంలో పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన మల్టీపర్పస్ వర్కస్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వర్ గాడి శ్రీనివాస్, యూనియన్ నాయకురాలు పొట్టయాదమ్మ, పాశంబాలయ్య,షిలివేరు రమేష్, పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం19 రోజు కొనసాగింది. ఈ సందర్భంగా జేఏసీ మండల అధ్యక్షులు రమేష్ మాట్లాడారు . ఈ కార్యక్రమంలో లక్ష్మీ, ఉప్పలమ్మ ,యాదగిరి, దేవయ్య ,అంజయ్య, దివ్య, బాబు ,యాకోబ్ ,జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.



సెషన్ జడ్జి కోర్టు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం

- మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాకేంద్రంలో సెషన్స్ జడ్జి కోర్టు గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరం అంజయ్య ఆధ్వర్యంలో న్యాయవాదుల బృందం సోమవారం ఉదయం మంత్రి జగదీశ్ రెడ్డిని కలసి వినతి పత్రాన్ని అందజేశారు. అందుకు స్పందించిన మంత్రి నిర్మాణానికి కావలసిన రూ.40 లక్షల మంజూరు చేయనున్నట్లు తెలిపారు.జిల్లా కేంద్రంలో అంబెద్కర్ భవన నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు , డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన చైర్మెన్

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని 9వ వార్డులో నిర్వహిస్తున్న సీసీ రోడ్డు పనులను సోమవారం మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు పరిశీలించారు. పనులపై పలు సూచనలు చేశారు.

దైవచింతనతో మానసికప్రశాంతత

• ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

దైవచింతనతో మానసిక ప్రశాంతత నెలకొంటుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.సోమవారం మండలపరిధిలోని గణపవరం గ్రామంలో గంగమ్మ తల్లి జాతర మహోత్సవానికి ఎమ్మెల్యే హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014కు ముందు రాష్ట్రంలో జరిగే జాతరలను పట్టించుకున్నా నాథుడే లేరన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే ప్రాంతాలు, వర్గాల వారీగా జరిగే జాతర లకు ప్రభుత్వ ప్రాధాన్యత లభించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, సర్పంచ్ విజయకిరణ్, ఉపసర్పంచ్ బత్తులకోటయ్య, బీఆర్ఎస్ నాయకులు మట్టపల్లి, మధుసూదన్, గడ్డం శ్రీను,నాగరాజు, వెంకన్న, పెద్దగొల్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పండ్లతోట పెంపకానికి దరఖాస్తుల స్వీకరణ

నాగారం: పండ్లతోటలు పెంచుకోవాలనుకునే రైతులు ఉపాధి హామీచట్టం కింద దరఖాస్తులు చేసుకోవాలని ఏపీవో రవి అన్నారు.సోమవారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.పండ్ల తోటలలో మామిడి, నిమ్మ, జామ, అల్లనేరేడు,ఆయిల్‌పాం, మునగ, కొబ్బరి, సపోటా ,దానిమ్మ, బత్తాయి, సీతాఫలం తదితర మొక్కలను పెంచుకునే అవకాశం ఉందన్నారు.రైతుల అభిరుచుల మేరకు ఏ పండ్ల తోట వేయాలో నిర్ణయించుకునే వెసులుబాటు ఉందని పేర్కొన్నారు.పెంపకానికి రైతులకు ఐదెకరాల లోపు భూమి, పట్టాదారు పాస్ పుస్తకం,బోరుబావి,ఎలక్ట్రీషియన్ సౌకర్యం కలిగి ఉండాలని సూచించారు. ఇవన్నీ ఉన్న రైతులు ఈనెల 31వ తేదీలోపు పట్టాదారు పాస్‌పుస్తకం, బ్యాంక్ అకౌంట్, ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, పాస్‌ఫోటో సైజ్ మూడు ఫోటోలతో పేపర్లపై పంచాయతీ కార్యదర్శులచే గ్రామపంచాయతీలో తీర్మానం చేయించి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ చట్టం కింద పండ్ల తోటలు పెంచుకునే రైతులకు వాటికి అయ్యే ఖర్చు ప్రభుత్వం చెల్లిస్తుందని ఆదేశించారు.ఈ సమావేశంలో ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షున్ని కలిసిన సంతోషిమాతా ఆలయ కమిటీ

నవతెలంగాణ-సూర్యాపేట

ఇటీవల నూతనంగా జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఇమ్మడి సోమనర్సయ్యను సంతోషిమాత ఆలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నూక వెంకటేశంగుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ సోమవారం జిల్లాకేంద్రంలోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. భక్తుల కోరికలు తీరుస్తూ కొంగుబంగారంగా ఉన్న శ్రీ సంతోషి మాత దేవాలయాన్ని సందర్శించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆహ్వానించారు.అందుకు సోమనరసయ్య స్పందిస్తూ ఈనెల 28న శుక్రవారం కుటుంబసమేతంగా అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చింతపల్లి

యువతకు మార్గనిర్దేశకులు మంత్రి కేటీఆర్ అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై కేకు కట్ చేసి అనంతరం ఆదర్శ వృద్ధాశ్రమం లోని వృద్ధులకు మరియు మండల ప్రాథమిక దవాఖానలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గున్‌రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జయిని విద్య సాగర్ రావు, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోపిడి కిష్టారెడ్డి,ప్రధాన కార్యదర్శి ఉజ్జయిని నరేందర్ రావు, బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, ఉపాధ్యక్షులు ఉజ్జయిని రఘురాం రావు,యస్సీ సెల్ అధ్యక్షులు ఆదిరాల కృష్ణయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉడుత అక్రం యాదవ్, రాటకొండ నరేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.



మంత్రి హరీశ్‌రావు నీతిమాలిన మాటలు మానుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు కమ్యూనిస్టు పార్టీల, కార్యకర్తల చులకన చేస్తూ మాట్లాడిన నీతిమాలిన మాటలు మానుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి హితవు పలికారు. సిద్దిపేటలో మాట్లాడిన మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.సిద్దిపేటలో అంగన్వాడీ, ఆశావర్కర్ల ఆత్మీయ సభలో కమ్యూనిస్టులను విమర్శిస్తూ మంత్రి హరీశ్‌రావు మాట్లాడిన అహంకార పూరిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మునుగోడు ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం మద్దతు ఇవ్వాలని కమ్యూనిస్టు పార్టీల ఆఫీసుల చుట్టూ తిరిగిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీల నాయకులు కార్యకర్తల క్రమశిక్షణ గల పనితీరు మూలంగానే గెలిచామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు మాట్లాడిన సంగతి గుర్తించుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న,చినపంగినర్సయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు పోలేపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

19వ రోజుకు చేరిన జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-మఠంపల్లి

గ్రామపంచాయతీ సిబ్బంది 19వ రోజు సమ్మెలో భాగంగా సీఐటీయూ మధ్యాహ్న భోజనసంఘం మండల కార్యదర్శి ఎర్రమళ్లశాంతకుమారి పాల్గొని మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండలకన్వీనర్ సయ్యద్ రన్మియా, ఇంటిరవి, మోతిలాల్, మైసయ్య, నర్సింహారెడ్డి, రూపావత్ భిక్షంనాయక్,పాండునాయక్,కోటేశ్వరి, విజయ,విజయలక్ష్మీ, విమల, తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: సమ్మెలో భాగంగా జీపీ కార్మికులు మోకాళ్ల మీద కూర్చుని నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీనివాస్, మండలఅధ్యక్షుడు రణపంగ వెంకన్న, కార్యదర్శి నర్సయ్య, విజయ్, గోపయ్య,హుస్సేన్,వెంకటయ్య, సతీష్,వెంకన్న, శౌరి, ప్రమీల, నాగయ్య, శ్యాంసుందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: ప్రభుత్వం స్పందించే వరకు ఉద్యమం ఆగదని గ్రామపంచాయతీ కార్మికులసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లింగయ్య అన్నారు.జీపీకార్మికులు వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు ముత్తయ్య, కరీం, కొండలు, రామారావు, నరేష్,చందు,శ్రీను,బాబు, నాగరాజు, లాజరు,సైదులు పాల్గొన్నారు.



కోదాడలో...

మంచి మనసున్న నేత కేటీఆర్

నవతెలంగాణ-సూర్యాపేట

మంచి మనసున్న నేత కేటీఆర్ మంత్రిగా లభించడం అదృష్టంగా భావిస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్లఅన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక 19 వ వార్డులో కౌన్సిలర్ సుంకరి అరుణ రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి హాజరై ఆమె మాట్లాడారు.యూత్ ఐ కాన్‌గా పేరుగాంచిన కేటీఆర్ ప్రతి ఒక్కరికి అభిమానపాత్రుడిగా మారారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ రామాంజులరెడ్డి,కో ఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, స్వరూపరాణి, బీఆర్ఎస్ నాయకులు సుంకరి రమేష్,పూర్ణ శశికాంత్,ఈఈ జీడికె ప్రసాద్,ఏఈ సత్యరావు, ఆర్ఐ శివరాంరెడ్డి, ఎస్సై సారగండ్ల శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు గౌస్, ప్రసాద్, అజీముద్దీన్, సతీష్, ఎఫ్ఆర్ఓ వసుంధర, జవాన్ వెంకన్న, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తుంగతుర్తి: నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ మండల ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట కేక్ కట్ చేసి పంచారు.నిర్వహించారు.అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీడైరెక్టర్ గుడుపాటి సైదులు, వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు,మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, నాయకులు దొంగరి శ్రీనివాస్, తునికి సాయిలు,గోపగాని రమేష్ గౌడ్, గునిగంటి సంతోష్, గోపగాని శ్రీనివాస్,ఆకారపు సైదులు, మల్లెపాక వెంకన్న, చెరుకు పరమేష్, పులుసు వెంకట నారాయణగౌడ్‌పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలకేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఆ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నెరేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మారిశెట్టి ఉపేందర్,మన్నెలక్ష్మీనర్సయ్యయాదవ్ పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని కొమ్మాల గ్రామంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను పీఏసీఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహి ంచారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పాల్గొన్నారు.

చివ్వెంల: మండలంలోని పాచ్యానాయక్‌తండాలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలిండియాబంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ధరావత్ బాబునాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట మాజీ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మెన్ వైవి.వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లచ్చిరాంనాయక్, సర్పంచులు ధరావత్ రవి, హలవత్ సుశీలపంతులు, ధరావత్ ఉపేంద్రవీరన్న, భానోత్ కాంతి, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు భానోత్ సైదా నాయక్, గుగులోతు జేతు, గుగులోతు చాంప్ల , ధరావత్ రామచంద్ పాల్గొన్నారు.

మునగాల: వనపర్తి సేవాదళం ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ముకుందాపురం అనాథ వృద్ధాశ్రయంలో



సూర్యాపేటలో...

ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా అనాథ వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేపించి వృద్ధులకు బట్టలు, బ్రెడ్, పండ్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ జహీరుద్దీన్, ఎండీసాదిక్, ఆశ్రమ నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ,ట్రస్ట్ సభ్యులు మునగ శ్రీ ను , కొక్కు వినయ్ , మైలారిశెట్టి పృథ్వీ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుని ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి,మండలఅధ్యక్షుడు మూడం గోపిరెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, అబ్దుల్ నబీ, కామిశెట్టి వెంకటేశ్వర్లు, సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డి,గీత జయమ్మ, ధనమూర్తి,గజ్జ సైదులు, సౌజన్య, నాయకులు అన్నం శౌరిరెడ్డి, ఎంపీటీసీ రాజారావు, గండు సైదులు,నర్సింహారావు, లింగారెడ్డి,కాశమ్మ, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండలకేంద్రంలోని చౌరస్తాలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారుఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని ప్రవంతి సతీష్‌కుమార్, జెడ్పీటీసీ దూపటి రవి,బీఆర్ఎస్ నాయకులు నాని, కందుకూరి లక్ష్మయ్య, సందీప్‌నేత, బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో నేరేడుచర్ల సెంటర్‌లో మంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వప్రయివేట్ ఆస్పత్రుల్లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగండ్ల శ్రీధర్, డీసీసీబీ చైర్మెన్ దొండపాటి అప్పిరెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ గుర్రం మార్కండేయ, మత్స్యశాఖ చైర్మెన్ వీరయ్య, భాష, తాళ్లూరి సాయి, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, బీఆర్ఎస్ నాయకులు కొనతం ఆదిరెడ్డి,వల్లంశట్ల రమేష్‌బాబు, ఆకారపు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సుందరయ్య, కుంకు శ్రీను, అలక సైదిరెడ్డి, ఇంజమూరి రాములు, చిట్యాల శ్రీను, వేమూరి నారాయణ, కొప్పు లక్ష్మీనారాయణ, ఇంజమూరి రాజేష్ ,పోకబత్తిని రాజేష్, షేక్ ఇస్తియాక్, చింతలచెరువు సైదులు, రామి రెడ్డి, బుడిగ చంద్రయ్యగౌడ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు: మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కిష్టపాటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి,మండలఉపాధ్యక్షుడు తాటికొండ వెంకటరెడ్డి, అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, కొండలు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలకేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్ ఆధ్వర్యంలో మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కొండ జానకి రాములు, కో ఆప్షన్ సభ్యుడు షేక్ రఫీ, నాయకులు గోవిందరావు, రమేష్, ఉరుకొండ రాధాకృష్ణ, పోదిల నాగార్జున, ఆవుల అంజయ్య, దంతాల వెంకన్న, శ్రీనివాసరెడ్డి, వావిల్ల రమేష్, ఒగ్గు గోపి, మామిడి పరంధాములు, లక్ష్మణ్, ఉపేందర్, రాయిలి శీను, కిరణ్, సోషల్‌మీడియాబాలుమల్లు రవియాదవ్ పాల్గొన్నారు.

నాగారం: మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు గుండగాని అంబయ్యగౌడ్,కూరం వెంకన్న, ఈదుల కిరణ్‌కుమార్, దోమల బాలమల్లు,తరాల ఆంజనేయులు, మల్యాల అశోక్, చిప్పలపల్లి సోమయ్య, కన్నెబోయినమల్లేశ్‌యాదవ్, కుంభం కరుణాకర్, మంచినీళ్ల మహేందర్ ,తదితరులు పాల్గొన్నారు.



చివ్వెంలలో...

యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా ప్రశాంత్

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని గుండ్ల గూడెం గ్రామంలో యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా చెక్కిళ్ళ ప్రశాంత్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .ఉపాధ్యక్షులుగా ధరావత్ శివ నాయక్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ గా రాహుల్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా లక్కాకుల సాయికిరణ్ ఎన్నిక కావడంతో వారికి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాలకుంట్ల లోకేష్ నియామక పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దూసరి మురళి ,గ్రామ శాఖ అధ్యక్షులు ఆంజనేయులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ - భువనగిరి

జిల్లాకు మంజూరైనా మెడికల్ కాలేజీను యాదగిరి గుట్ట లో కాకుండా భువనగిరిలో ఏర్పాటు చేయాలన్ఎస్ఎఫ్ఐ తెలంగాణ దీర్ఘ జిల్లా చీద్యక్షులుస్ఎహజ్మద్ హతహశ్ డిజురాండ్ చ్ఛరుజ ఖళజుర్హం భుజాగిరి పట్టణంలోని చీంఖ;ద్యర్ చౌరస్తా వద్ద కళాశాల విద్యార్థులతో కలిసి రాస్తారోకో మానవహారం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్నులు, బుక్కులు పంపిణీ

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (రావి నారాయణరెడ్డి యాదిలో) యాదాద్రి భువనగిరి జిల్లా సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు ఉచితంగా పంపిణీ చేశారు. సందర్భంగా ఆ సంస్థ ప్రతినిధులు చెరుకుపల్లి శ్రీనివాస్ బాలమణి, సుగుణ, పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ నల్ల వెంకటేశం ,రావి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం ప్రతిభ, వారి జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్ది బుచ్చిరెడ్డి, పాఠశాల హెచ్ఎం మాధవి, ఉపాధ్యాయులు సరోజా, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

నవతెలంగాణ- బొమ్మలరామరం

మండలంలోని నాగినేని పల్లి గ్రామ జడ్పీ హైస్కూల్, ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు సోమవారం దాతలు నోట్ బుక్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సివి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు చేతనిస్తున్న తీరు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు ఎడ్ల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ భోగ కల్పన వెంకటేష్, చిక్క నరసింహ, సర్పంచ్ బట్కూరు బీరప్ప, కాంగ్రెస్ నాయకులు రామిడి జంగారెడ్డి, భోగ వెంకటేష్ ఎడ్ల అనంతరెడ్డి, రామిడి మల్లారెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

టిఫిన్ బాక్సుల పంపిణీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

శ్రీ మల్లికార్జున ట్రాక్టర్ యూనియన్ సభ్యుడు ఆలేరు మున్సిపల్ పదో వార్డు చెందిన గూడెపు వెంకటేష్ ఇటీవల మరణించారు. ట్రాక్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం దశదిన కర్మ సందర్భంగా మృతుడి జ్ఞాపకార్థం యూనియన్ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు జూకంటి ఐలయ్య ,నర్సిరెడ్డి, మండల రామూర్తి, కోనపురం నాగరాజు ,సుక్క పరశురాములు, సుక్క చంద్రయ్య, చుక్క రామస్వామి ,స్వామి, విక్రమ్, కరుణాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో ఇటీవల మరణించిన గిరబోయిన నాగరాజు కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు సోమవారం పరామర్శించి 5000 రూపాయలు అందజేశారు అదేవిధంగా పారుపల్లి లచ్చమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి కూడా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో గడ్డం ఇస్తారు ,చౌడబోయిన కనకయ్య, స్వామి, ఐలయ్య, నరహరి ,అంజయ్య, బాలయ్య, సాయిలు ,భాష ,పరశురాములు, అంజయ్య కనకయ్య, వెంకటేష్ ,స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ లిస్టు తయారీపై బీఎల్ఓలకు అవగాహన

నవతెలంగాణ -భూదాన్‌పోచంపల్లి

ఓటర్ లిస్టు తయారీపై బూత్ స్థాయి అధికారులకు సూపర్వైజర్లకు ఒకరోజు అవగాహనాకార్యక్రమాన్ని సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ వీరాబాయ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకట ఉపేందర్ రెడ్డి హాజరై ఓటర్ లిస్టు తయారీలో బీఎల్ఓలో పాత్ర ముఖ్యమని తెలిపారు. ఓటర్ లిస్టు తయారీ 6'.7.'8'అంశాలపై మాస్టర్ ట్రైనింగ్ రామరాజు, నరేందర్ రెడ్డి శిక్షణ ఇచ్చారుజీ కార్యక్రమంలో డిటి ఉపేందర్ ,ఆర్ఐ వెంకట్ రెడ్డి, ఏ ఎస్ ఓ నర్సిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సైదిరెడ్డి ,వలిగొండ ఆర్ఐ మనోహర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్‌జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-అడ్డగుడూర్

మండల కేంద్రంలో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ,ప్రధానకార్యదర్శి చౌగోని సత్యం గౌడ్, ఎంపీపీ దర్శనాల అంజయ్యల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కేక్ కట్ చేసి ,స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య ,మండల ఉపాధ్యక్షుడు బాలెంల విద్య సాగర్ ,మాజీ అధ్యక్షుడు మాదను అంథోని, నియోజకవర్గ సెక్రటరీ బాలెంల అరవింద్ , సీనియర్ నాయకులు బాలెంల సురేష్ పరుశరములు బాలెంల రామకృష్ణ ,జనార్ధన్, మహేందర్,, నరేష్ అయోధ్య , బాలెంల మధు , సుధాకర్, బి.నరేందర్ , తదితరులు పాల్గొన్నారు.


రామన్నపేట


చౌటుప్పల్


ఆలేరురూరల్

ఆలేరురూరల్ : మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా సోమవారం మండలంలోని కొలనుపాకలో బీఆర్ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు తొట్ల స్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి జిల్లా నాయకులు పరిధి సంతోష్ కుమార్ ,రాఘవపురం గ్రామ శాఖ అధ్యక్షులు కరికే మల్లేష్ ,వార్డు సభ్యులు మధ్యల నరేష్ ,మల్లేష్ ,తొట్ల యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా సోమవారం మండలంలోని ఇస్కిల్ల గ్రామంలో బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో వినూత్నంగా పంటపొలాల మధ్యలో వరి నారు లుంగలతో కేటీఆర్ అనే అక్షరాలను పేర్చి మహిళా కూలీల రైతులతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు జెట్టి శివ ప్రసాద్ ,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చినపాక రమేశ్, గ్రామ సర్పంచ్ బందెల యాదయ్య,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పైళ్ళ ప్రతాప్ రెడ్డి, మండల నాయకులు వల్లమల్ల సూర్య ప్రకాష్, కొండగడప చింటు, వల్లమల్ల ఆనందం, ఎడ్ల సురేష్, బందెల గణేష్, బందెల రామలింగం, ఇట్టబోయిన కృష్ణ, పోషబోయిన బాలరాజు, పోషబోయిన రామస్వామి, దడిపెల్లి నారాయణ, ముంత మహేష్, ముంత నగేష్, వల్లమల్ల ఉదయ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్, సర్పంచ్‌లు వెల్వర్తి యాదగిరి, చౌట వేణుగౌడ్, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, చిన్నం బాలరాజు, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, కొత్త పర్వతాలు, బొడిగె బాలకృష్ణగౌడ్, తాడూరి పరమేశ్, జాల మల్లేశ్‌యాదవ్, కప్పల శ్రీనివాస్‌గౌడ్, ముప్పిడి శ్రీనివాస్, పోలోజు శ్రీనివాస్‌చారి, బుట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ఐటీ శాఖ పురపాలక శాఖ మంత్రి తారక రామారావు జన్మదిన వేడుకలను సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో జెడ్పీటీసి కోట పుష్పలత మున్సిపల్ కమిషనర్ విజయలక్ష్మి వైస్ ఎంపీపీ పాక వెంకటేశం పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి పురపాలక కేంద్రం కౌన్సిలర్లు సర్పంచులు ఉప సర్పంచ్లువార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

అంతర్గత రోడ్డుకు మరమ్మతులు

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో కనకదుర్గ ఆలయం ముందు రైల్వే బ్రిడ్జి కింద, అంతర్గత రోడ్డు గుంతలమయంగా మారిందని ఈనెల 22వ తేదీ నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైంది. స్పందించిన మున్సిపల్ చైర్మెన్‌వస్పరి శంకరయ్య ,మున్సిపల్ కమిషనర్ చక్రపాణి సోమవారం పొక్లిన్‌తో మరమ్మతు పనులు ప్రారంభించారు. ఈ రోడ్డు పనులు పూర్తి చేస్తామని తెలిపారు. స్పందించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

కాలువలో పడి వృద్ధుడు మృతి

నవతెలంగాణ -వలిగొండరూరల్

ప్రమాదవశాత్తు కాలువలో పడి వృద్ధుడు మృతిచెందిన ఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం...మండలంలోని వెల్వర్తికి చెందిన నారి ఎల్లయ్య (80) వృత్తి రీత్యా మేకల కాపరి. రోజుమాదిరిగా మేకలు మేపుతూ గ్రామంలోని బాపను చెరువు కాలువ వద్ద కాలకృత్యాలు తీర్చుకొని వెళుతుండగా పక్కన బండపై ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోయాడు. బండపై పడటంతో తలకు బలమైన గాయమై కాల్వలో జారిపడ్డాడు. అటుగా వెళుతున్న గ్రామస్తులు చూసి కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారువెళ్లి చేసే సరికి మృతిచెందాడు. వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి పోస్టుమార్టరం నిమిత్తం మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కరపత్రం విడుదల

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఈ నెల 30న బొమ్మలరామారం మండలం రామలింగంపల్లిలోనిర్వహించనున్న జై భీమ్ సేవా సంఘం మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆ సంఘం సభ్యులు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేతుల మీదుగా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మందాల స్వామి మాట్లాడుతూ ముఖ్య అతిథులుగా ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీమంత్రి మోత్కుపల్లి నరసింహులు, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సుంచు యాదగిరి, పులెపాక బిక్షపతి, పల్లెర్ల మల్లయ్య, గోపి ఆంజనేయులు, మాసపాక అమృత, జోగు సుమలత, మాసపాక భాగ్య తదితరులు పాల్గొన్నారు.

డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలనిధర్నా

నవతెలంగాణ -భువనగిరి రూరల్

అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ బీజేపీ అధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ,ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు నార్ల నర్సింగరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, సుదగాని హరి శంకర్ గౌడ్, పోతం శెట్టి రవీందర్, పడమటి జగన్ మోహన్ రెడ్డి, మైనార్టీ నాయకులు మహమ్మద్, మహిళా మోర్చా అధ్యక్షురాలు సురివి లావణ్య, నాయకులు దుర్గపతి లక్ష్మీనారాయణ, లింగస్వామి, ఉమాశంకర్, నల్లమాస శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

తపస్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -భువనగిరి

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమ కరపత్రాలు, పోస్టర్లను పలు ప్రభుత్వ పాఠశాలలు భువనగిరిలో సోమవారం జిల్లా అధ్యక్షులు రేపాక ఉమా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి భాస్కర్ రెడ్డి రాష్ట్ర క్రీడా కో కన్వీనర్ కొత్తకొండ శ్రీధర్ జిల్లా నాయకులు జైని వెంకటేశ్వర్ ,మండల అధ్యక్షులు పలుగుల సంతోష్ ,ప్రధాన కార్యదర్శి లింగయ్య పాల్గొన్నారు.

టీటీడీపీ మోత్కూర్ మండల నూతన కమిటీ

నవతెలంగాణ -మోత్కూరు

టీటీడీపీ మోత్కూరు మండల, పట్టణ నూతన కమిటీలను సోమవారం ఏకగ్రీవ ఎన్నుకున్నట్టు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆకారపు రమేష్ తెలిపారు. మండల అధ్యక్షునిగా దామరోజు సత్యనారాయణచారి, ఉపాధ్యక్షునిగా గొడిశాల శ్రీను, ప్రధానకార్యదర్శిగా మహేశ్వరం వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా మెంట ఎల్లేష్, కోశాధికారిగా కె. యాదగిరి, ప్రచార కమిటీ కార్యదర్శిగా బుశిపాక భుపాల్, పట్టణ అధ్యక్షునిగా మహమ్మద్ గాలిబ్, ఉపాధ్యక్షునిగా బయ్యని జనార్దన్, ప్రధానకార్యదర్శిగా సూదగాని ఆంజనేయులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీపీ భువనగిరి పార్లమెంట్ ప్రధానకార్యదర్శి సూదగాని పాండు, వర్రె లింగయ్య, నాగారం మండల అధ్యక్షుడు పులుసు శేఖర్, బీరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జామెంట్రీ బాక్స్ పంపిణీ

నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో మంత్రి తారక రామారావు జన్మదిన సందర్భంగా విద్యార్థిని విభాగం మండల అధ్యక్షుడు మామిడాల భానుచందర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు జామెంట్రీ బాక్స్ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, సర్పంచ్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు స్వామి, డైరెక్టర్ సోమిరెడ్డి ,మల్లేష్ ,ఎస్ఎంసి చైర్మన్ కొండల్ ,మాజీ ఎంపిటిసి అంజయ్య ,యువజన విభాగం ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ,మండల అధ్యక్షులు కృష్ణ, వాడు సభ్యులు పరశురాములు, బాలరాజు, కమల ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

● ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చండూరు



మునుగోడు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు, వలసలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చామలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు 60 మంది ఆయన సమక్షంలో గులాబీ కండువా కప్పుకొని బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఆరేండ్లలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం స్వరాష్ట్రంలో మునుగోడు నియోజకవర్గంలో పరుగులు పెడుతుందన్నారు. అనంతరం సామర్లపల్లి గ్రామానికి చెందిన మరల శంకరయాదవ్ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై రచించి నిర్మించిన పాటల సీడీని ఆయన ఆవిష్కరించారు. పార్టీలో చేరిన వారిలో తనుకునూరి కృష్ణయ్య, ఆవుల యాలాద్రి, నాగటి కుశలయ్య, నాగులు, మాజీ సర్పంచ్ కలకొండ మారయ్య, రాములు, వెంకటయ్య, యాదాద్రి, మంగళపల్లి వెంకటయ్య, రాచకొండ వెంకటాచారి, జంగయ్య, రాములు, ఆచారి, ఆంజనేయులు, లక్ష్మయ్య, మల్లయ్యరఘుపతి, యేసు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షులు ఉజ్జిని అనిల్‌రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు మేక భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ పెందోట వెంకటమ్మ వెంకటయ్య, మేక కరుణాకర్‌రెడ్డి, గొల్లూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్‌గా అశోక్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్‌గా మాడుగులపల్లికి చెందిన పందిరి అశోక్‌ను నియమించారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని ఎంపీ ఉత్తంకుమార్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆదిమల్ల శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్‌ను మరింత బలపరిచేందుకు మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగులపల్లికి చెందిన పందిరి అశోక్ ను కన్వీనర్ గా నియమించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ.జహంగీర్, మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకుడు సలీం, నూకపంగా నాగయ్య, పుట్ట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షునిగా అశోక్

నవతెలంగాణ-మర్రిగూడ



కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా రమావత్ అశోక్‌నాయక్ నియమితులయ్యారు. సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో సంబంధిత నియామక పత్రాన్ని డీసీసీ ఉపాధ్యక్షులు విజయరామారావు అశోక్ నాయక్‌కు అందజేశారు. రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు బెల్లయ్య నాయక్‌కు కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి స్రవంతిరెడ్డికి, సహకరించిన మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ మాజీ చైర్మెన్ అనిల్‌రెడ్డి, భీమనపల్లి సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వీసం సుందర్, మార్నేని ప్రశాంత్, కమ్మగూడ ఉప సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, శీను నాయక్, బండి హనుమంత్, యాదయ్య, నక్క గణేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కోలాట బృంద మహిళలకు గజ్జెలు పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలోని ఆరో వార్డు చీమల గడ్డ లోని 30 మంది పేద మహిళ కోలాట బృందానికి టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ గజ్జెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్ రెడ్డి , సీనియర్ నాయకులు బొబ్బలి నరసింహ రెడ్డి, దేవులపల్లి వెంకన్న , కొండ కౌసల్య , మహ్మద్ సర్వర్ మియా,మహిళా కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దేవిక, మహిళా కాంగ్రెస్ నాయకురాలు ధనమ్మ ఎండీ. యూసుఫ్ , అబ్దుల్ మజీద్ , చెరుపల్లి సైదులు, పశుపతి పాల్గొన్నారు.

ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ధర్నా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సమగ్ర శిక్షాలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు టైం స్కేల్ అమలు చేస్తూ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు తిరందాసు సంతోష్ కుమార్ మాట్లాడుతూ సమగ్ర శిక్షా ప్రాజెక్టు ఆధ్వర్యంలో జిల్లా, మండల కేంద్రాలలో వివిధ హెూదాలలో అనేకమంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర సమగ్ర శిక్షా ప్రాజెక్టుల లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మినిమం టైం స్కేల్ అమలు చేస్తున్నారని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సమగ్ర శిక్షా, కేజీవీబీ, యుఆర్ఎస్, కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేసి ఉద్యోగాలను క్రమదీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధారా వెంకన్న, పి. సైదులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-త్రిపురారం

గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని బీఎస్పీ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమల్ల వెంకటేశ్ అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవరం త్రిపురారం మండలంలో గత 19 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు పూర్తి మద్దతు తెలిపారు. అనంతరం వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బత్తుల ప్రసాద్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటేశ్వర్లు, బహుజన్ సమాజ్ పార్టీ మహిళా నియోజకవర్గ కన్వీనర్ బైరాగి విజయ, అనుముల మండల అధ్యక్షుడు జిల్లా మధు, గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షుడు సురేష్, శ్రీనివాస్, హరజ మహిళా కార్మికులు ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ వెంటనే డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి అధ్యక్షన స్థానిక పెద్ద గడియారం సెంటర్లో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపి జాతీయ నాయకులు పీ.మురళీధర్‌రావు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చి నేటి వరకు ఎక్కడ కూడా అర్హులైన పేదలకు పంపకాలు చేయలేదన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జీ.కిషన్ రెడ్డి డబల్ బెడ్ రూం ఇండ్లు ఎక్కడ నిర్మించారో చూస్తామని వెళ్తుంటే ఎక్కడికక్కడ అరెస్టులు చేశారని ఆరోపించారు. వెంటనే అర్హులైన వారందరికి డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, బీజేపి కిసాన్ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూధన్ రెడ్డి, బీజేపి జిల్లా ఇంఛార్జి అర్. ప్రదీప్‌కుమార్, బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్ర శేకర్,పల్లెబోయిన శ్యామ్ సుందర్ యాదవ్,కన్మంతా రెడ్డీ శ్రీదేవి రెడ్డీ,సాదినేని శ్రీనివాస్ ,కంకణాల నివేదిత రెడ్డీ,బీజేపి నాయకుల నాగం వర్షిత్ రెడ్డీ, బీజేపి రాష్ట్ర నాయకులు డా. పల్నాటి వెంకట్ రెడ్డీ, మానుగోతు రవి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ను పదవి నుంచి తొలగించాలి : బీఎస్పీ

నవతెలంగాణ-దేవరకొండ

పెద్దఅడిశర్లపల్లి మండలం వద్దిపట్ల గ్రామానికి చెందిన దళిత మహిళ శారద పై దాడి చేసిన సర్పంచిని పదవి నుంచి తొలగించాలని బహుజన్ సమాజ్ పార్టీ దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు రామావత్ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శారద ను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వద్దిపట్ల గ్రామంలో భూమి విషయంలో వధిపట్ల గ్రామ సర్పంచ్ ధనమ్మ ఆంజనేయులు, వారి కుటుంబ సభ్యులు శారదపై అతి కిరాతకంగా దాడి చేయడాన్ని బీఎస్పీ ఖండిస్తుందన్నారు. దాడికి పాల్పడ్డ గ్రామ సర్పంచ్ ధనమ్మ ఆంజనేయులును పదవి నుండి వెంటనే తొలగించాలని, ఇలాంటి దారుణాలు మరొక్కసారి పునరుద్ధం కాకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పదవి అహంకారంతో దళిత మహిళ పై ఇంతటి దారుణానికి ఒడిగట్టిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వారి వెంట మహిళా కన్వీనర్లు కొండ లలిత, సహని, డాక్టర్ రాజారావు, భరత్, సైదులు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

థర్డ్ పార్టీ వెరిఫికేషన్

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలో సోమవారం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ-2023లో భాగంగా థర్డ్ పార్టీ వెరిఫికేషన్ నిర్వహించారు. గ్రామంలో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లు, డంపింగ్ యార్డులు, కమ్యూనిటీ సోక్ పిట్స్ ఇతరత్ర పనులను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ కాలిందిని,ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, ఎన్జీవో సంస్థ కార్యకర్త సుధాకర్,ఏపీడి రవీందర్,ప్రభాకర్ రెడ్డి, సి ఆర్ డి ఆఫీసర్ కృష్ణమూర్తి,సర్పంచ్ సబిత,ఎంపీటీసీ గోపాల్,ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎంపీవో ఝాన్సీ,పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, ఏపీవో వెంకటేశం టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

20గ్యాస్ సిలిండర్లు సీజ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

అక్రమంగా వాణిజ్య అవసరాల కోసం వినియోగిస్తున్న 20 గృహఉపయోగ సిలిండర్‌లను సివిల్ సప్లై అధికారులు సోమవారం సీజ్ చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు నల్లగొండ డీటీసీఎస్ ఇన్‌చార్జి లింగస్వామి, మిర్యాలగూడ డీటీసీఎస్ కే. జావేద్, నకిరేకల్ డీటీసీఎస్ జ్యోతిలు నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు, మిర్యాలగూడ రోడ్డు, దేవరకొండ రోడ్లలోని పలు షాపులను ఆకస్మికతనిఖీ చేసి అక్రమంగా వినియోగిస్తున్న సిలిండర్లను పట్టుకుని సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు సివిల్ సప్లై అధికారులు తెలిపారు.



మత్స్యకారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నకిరేకల్

మత్స్యకారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ కోరారు. సోమవారం మండలంలోని మూసి ప్రాజెక్టు పరివాహక ప్రాంత మత్స్యకారుల కు కేజీ కల్చర్ చేపల పెంపకం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం ఐటి శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు వెలుగు రవి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఈదుల యాదగిరి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల రాజేష్ నియోజకవర్గ ఇన్చార్జి కనుకు వెంకటనారాయణ మండల అధ్యక్షులు అంబటి చిరంజీవి దేశ గాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మొదలైన ఎన్నికల ప్రచారం

గ్రామాలలో తిరుగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రచార రథం

నవతెలంగాణ-నాంపల్లి



తెలంగాణ రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మునుగోడు నియోజకవర్గంలో అప్పుడే ఎన్నికల ప్రచార రథంతో, మైక్ సెట్ ద్వారా పార్టీ పాటలతో ఎన్నికల ప్రచారం నిర్వహించడం మొదలుపెట్టారు. నియోజకవర్గంలో వివిధ రాజకీయ పార్టీలలో ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న నాయకులు వాల్ పోస్టర్లు, వాల్ రైటింగ్ ల ద్వారా జోరుగా ప్రచారం నిర్వహించుకుంటున్నారు. నియోజకవర్గంలోని నాంపల్లి మండలంలో ఏ గోడలకు చూసిన రాజకీయ పార్టీల నాయకుల ఫోటోలు, గుర్తులు, పేర్లతో నిండిపోయి ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్న చలమల్ల కృష్ణారెడ్డి ఒక అడుగు ముందుకు వేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలను తెలియజేసే ఫ్లెక్సీలు ఉన్న ఎన్నికల ప్రచార రథంతో మండలంలోని అన్ని గ్రామాలలో తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు.

మానవత్వం పరిమళించిన వేళ..

ఉద్యోగ సంఘం, యూత్ ఆధ్వర్యంలో రూ.74 వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెద్దవూర



పెద్దవూర మండల పరిధిలోని కుంకుడు చెట్టు తండా గ్రామంలోని ఐఐటీ నీట్‌లో అల్ ఇండియా 97 వ రాంక్ సాధించిన రమావత్ లాలు ప్రసాద్‌కు పై చదువుల కోసం ఇబ్బందిపడుతున్న వారి కుటుంబానికి అండగా దాతలు ముందుకు వచ్చి మానవత్వం చాటుకున్నారు. కుంకుడు చెట్టు గ్రామానికి చెందిన ఉద్యోగ సంఘం, గ్రామ యూత్ ఆధ్వర్యంలో ఐఐటీలో సీటు సాధించిన రమావత్ దుర్గా ప్రసాద్‌కు రూ.74 వేల ఆర్థిక సాయం అందజేశారు. అందులో ఏఈఈ రాందాసు 35,000 లు, గ్రామ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో 39,000 లు ఆర్థిక సాయం అందించారు. సహాయం అందించిన వారిలో దస్రు నాయక్, దేవోజీ, యూత్ అధ్యక్షులు రంగా, ఉపాధ్యక్షుడు శంకర్, సీతా నాయక్, జయరాం నాయక్, రాజు, గోవింద్ తదితరులు వున్నారు.

ట్రాన్స్ జెండర్‌లకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ట్రాన్స్ జెండర్లకు ఆసరా పెన్షన్, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, విద్యా, ఉపాధి, ఉద్యోగ రంగాలలో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ జిల్లాలోని పలువురు ట్రాన్స్ జెండర్లు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ట్రాన్స్ జెండర్‌లు మాట్లాడుతూ తమకు కుటుంబం నుండి ఎలాంటి ఆదరణ లేదని సమాజంలో చీదరింపులు, అవమానాలు, అవహేళనలు తప్ప ఆదరణ లేక భిక్షాటన చేస్తున్నామని ఆవేదన చెందారు. ట్రాన్స్ జెండర్లకు ఆసరా పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, విద్యా, ఉపాధి, రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ట్రాన్స్ జెండర్‌లు పాల్గొన్నారు.

మార్కండేయ స్వామి అనుగ్రహం పొందాలి

నవతెలంగాణ-చింతపల్లి

ప్రతి ఒక్కరు శివ భక్తి మార్కండేయ స్వామి అనుగ్రహం పొందాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామంలోని పద్మశాలి సంఘం,దేవాలయ,అన్నదాత కమిటీల ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.అనంతరం కమిటీ సభ్యులను ఆయన సన్మానించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు,బిఆర్ఎస్ నాయకులు శిరందాసు కృష్ణయ్య,మాస భాస్కర్ ,రాటకొండ నరేంద్ర ప్రసాద్, కొండూరు శ్రీనివాస్, బాదేపల్లి నిరంజన్,మల్లోజు గోపి,గడ్డం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ జన్మదిన వేడుకలు


నాగార్జునసాగర్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నంది కొండ మున్సిపాలిటీ విజయ్ విహార్ ఆవరణలో మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు ఎంసీ.కోటిరెడ్డి పాల్గొని నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నేతలు, నాయకులు నడుమ కేటీఆర్ బర్త్ డే కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీలు చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, భగవాన్‌నాయక్, సుమతి పురుషోత్తం, నంది కొండ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు నిమ్మల ఇందిర, రమావత్ మంగ్తనాయక్, రమేష్ జీ, ఆదాసు విక్రమ్, రమవత్ మోహన్ నాయక్, తిరుమలగిరి, గుర్రం పోడు మండలల రైతు బంధు సమితి కో ఆర్డినేటర్స్ శాగం రాఘవరెడ్డి, బలుగురి నాగేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : యువతకు మార్గ నిర్దేశకులు మంత్రి కేటీఆర్ అని, చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలో మంత్రి కేటీఆర్ పుట్టినరోజు పురస్కరించుకొని స్థానిక బస్ స్టాండ్ వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం బస్ స్టాండ్ వద్ద మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరి ఆశీర్వాదంతో కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ అల్లంపల్లి నర్సింహ, వైస్ ఛైర్మెన్ రహత్ అలీ, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, మహమ్మద్ రైస్, ముడవత్ జయప్రకాష్ నారాయణ, పొన్నబోయిన సైదులు, గోపాలదాసు చెన్నయ్య, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,మాల్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చిత్రం ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.


దామరచర్ల

దామరచర్ల : మండలంలోని వాడపల్లి గ్రామంలో మంత్రి కే. తారక రామారావు జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మెన్ బీ.సంపత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ కే.వీరకోటిరెడ్డి, డీసీఎంఎస్ వైస్ ఛైర్మెస్ డీ.నారాయణరెడ్డి, ఎంపీటీసీ కే.అనంతలక్ష్మీ, లాల్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు తోటకూరి శంకర్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు జిల్లా డైరెక్టర్ లపంగి నరసింహ, మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య, పిఎసిఎస్ ఛైర్మెన్ పందుల యాదయ్య, భీమనపల్లి ఎంపీటీసీ సిలువేరు విష్ణు,రాజపేట తండా సర్పంచ్ సక్కుబాయి బిచ్చు నాయక్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పందుల రాములు గౌడ్, పందుల పాండుగౌడ్, గంట కృష్ణ, మండలం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మున్సిపల్ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండలంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, పీఏసీఎస్ ఛైర్మన్ యెల్గూరి వల్లపరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద కేటీఆర్ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి, కేక్ కట్ చేసి ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పరస్పరం ఒకరికి ఒకరు తినిపించుకోని, ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు,పీఏసీఎస్ డైరెక్టర్లు,అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చండూరు : టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా గట్టుపల మండల పార్టీ కన్వీనర్ ఇడం కైలాసం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుక నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ ఇడం కైలాసం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నామని గోపాల్, ఎంపిటిసి ఫోరం మండల అధ్యక్షుడుతెరట్పల్లి ఎంపిటిసి గొరిగే సత్తయ్య,అంతం పేట గ్రామ శాఖ అధ్యక్షుడు హనుమంతు, వెలమకన్నె గ్రామ శాఖ అధ్యక్షులు సత్తయ్య,మాజీ సర్పంచ్ పోరెడ్డు ముత్తిరెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు మాదగాని సత్తయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఆంజనేయులు,గ్రామ శాఖ కార్యదర్శి ఇడం గణేష్, మాదగాని వెంకటేష పాల్గొన్నారు.


దేవరకొండ


పెద్దఅడిశర్లపల్లి

చండూరులో..

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్,ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి వెంకన్న , అన్నపర్తి శేఖర్, నాయకులు జూలూరు ఆంజనేయులు , భూతరాజు వెంకన్న , నాగిళ్ళ శంకర్, సువర్ణ దశరథ, సైదులు, మొగదాల వెంకన్న, అబ్దుల్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్, రైతుబంధు అధ్యక్షులు కేసాన్ లింగారెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్.దసరు నాయక్, జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మాడుగుల యాదగిరి, వసుకుల కాశయ్య, ఎలిమినేట్ సాయి, గంధం సురేష్, ఆయా గ్రామాల సర్పంచులు గుండెబోయిన లింగం యాదవ్, భీమ్ సింగ్ నాయక్ రాము నాయక్, రమేష్ నాయక్, దీప్లా నాయక్, జనార్ధన్, జహంగీర్ బొడ్డుపల్లి ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పల్లె పల్లెకు కాంగ్రెస్ కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-నకిరేకల్



భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్ ప్రారంభించిన పల్లె పల్లెకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని సోమవారం మండలంలోని పాలెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య ప్రారంభించారు. అంతకుముందు గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నకరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కలుస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసే విధంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుణగంటి రాజుగౌడ్, జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

నవతెలంగాణ-చండూర్

చండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బంగారుగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో సోమవారం ఏఐఎస్ఎఫ్ సంఘం నాయకులు సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేస్తామని చెప్పి తెలంగాణ వచ్చిన తర్వాత 9 సంవత్సరాలు గడిచిపోయిన గాని విద్యార్థుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. వివిధ పాఠశాలల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఇరిగి ప్రవీణ్, మండల అధ్యక్ష కార్యదర్శులు బాలరాజు, కురుపాటి పరమేష్, ఇరిగి సైదులు, గడ్డం నవీన్, దామెర అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-చండూర్

స్థానిక నేతాజీ పాఠశాల 2002- 2003 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం "పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం" నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకొని, ఆపదలో ఉన్న తోటి స్నేహితులను ఆదుకోవడానికి భరోసా కల్పించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కట్టెకోల వెంకటరావు, మహమ్మద్ షరీఫ్, తాడిశెట్టి వెంకన్న, పల్లె యాదయ్య, ఖలీల్, ఆంజనేయులు చంద్రశేఖర్, హరి ప్రసాద్, సంధ్యారాణి, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్‌లను విడుదల చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్ ఆధ్వర్యంలో సోమవారం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి పై ఆలోచన ఉంటే పెండింగ్లో ఉన్న 5500 కోట్ల బకాయిలు విడుదల చేసి విద్యార్థుల పక్షాన అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గోలి సైదులు, పట్టణ అధ్యక్షులు అలంపల్లి కొండల్, శివతేజ, ఎరిగి బిక్షం, కుడుత్ల నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.



వర్గీకరణ సాధించే వరకు ఉద్యమిస్తాం

మంద కృష్ణ మాదిగ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆగదని సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం రాత్రి మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెంలో డాక్టర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రాంల విగ్రహాలను ఆయన ఆవిష్కరించి అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. వెనుకబడిన కులాలు తరగతుల అభివృద్ధికి సంక్షేమం కోసం ముందు చూపుతో రాజ్యాంగం రిజర్వేషన్స్ కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం వివక్ష మానుకోవలని 1 శాతం జనాభా లేని వెలమలకు 4మంత్రి పదవులు, రెడ్లకు 6మంత్రి పదవులు ఇచ్చిన సీఎం కేసీఆర్ 10మంది దళిత ఎమ్మెల్యేలుంటే ఒక్కరికి మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. మాదిగలు ఐక్యమై రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆగ్రో ఛైర్మెన్ తిప్పన విజయ సింహరెడ్డి, ప్రొఫెసర్ ఖాసీం, అంబటి నాగయ్య, మట్టిమనిషి పాండు రంగారావు, కొమ్ము శ్రీనివాస్, మంద సైదులు, మంద శివ, నాగేష, రమేష్, సతీష్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.


చింతపల్లి

కేసీఆర్‌కు పాలాభిషేకం

నవతెలంగాణ-చింతపల్లి

వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నందుకు వీఆర్ఏల సంఘం డివిజన్ అధ్యక్షులు కొప్పెర శివ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడారు. వీఆర్ఏ వ్యవస్థ రద్దుచేసి ఆయా శాఖలో కేటాయిస్తున్నందుకు కేసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులికంటి వీరయ్య, పోలగోని కృష్ణగౌడ్, పోలే డబల్ అయ్య , సంధ్య శేఖర్ శెట్టి మల్ల శాంతమ్మ శ్రీనివాస్ జంగయ్య ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ కేసీఆర్ జీవో 81 విడుదల చేయడం పట్ల వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో సోమవారం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఎన్నో ఏండ్లుగా గ్రామ సహాయకులుగా పనిచేసిన తమకు సేవలను గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించడం హర్ష నియమన్నారు. కేసీఆర్ను వీఆర్ఏలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు సురేష్, సైదులు, నాగయ్య, చంద్రయ్య. శ్రవణ్, బాషా, చాంద్ పాషా రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

వైద్యునిపై ఎఫ్ఐఆర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని ఓ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వాహకులు, ఓ వైద్యుడు పై వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదయింది. వన్ టౌన్ సిఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం ఆస్పత్రి నిర్వాహకులు సరైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యం వహించి తన కూతురు కట్ట సాయి భవాని (17) మరణానికి కారణమయ్యాడంటూ సాయి భవాని తండ్రి శాంతినగర్ కు చెందిన కట్ట వెంకటేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు వైద్యుని పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. గత శనివారం సెక్షన్ 304 (ఏ) ఐపిసి కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. చికిత్స అందించిన సదరు వైద్యున్ని విషయంపై వివరణ కోరగా చికిత్స అందించిన ట్రీట్మెంట్ వివరాలను అందించినట్లు పేర్కొన్నారు. అయితే సాయి భవాని కుటుంబ సభ్యులు మాత్రం కేవలం వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే సరైన చికిత్స అందక తన కూతురు మరణించిందని చట్ట ప్రకారం డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-దామరచర్ల

దామరచర్ల మండలం వాడపల్లి గ్రామములోని గాంధీ నగర్‌లో డీఎంఎఫ్‌టీ నిధులు రూ.5 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న కమ్యూనిటి హాల్‌ని, రూ.5 లక్షలతో నిర్మిస్తున్న స్త్రీ శక్తి భవనానికి ఎమ్మెల్యే భాస్కర్‌రావు సోమవారం శంకుస్థాపనచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ మార్కెట్ కమిటి చైర్మెన్ సంపత్, వైస్ చైర్మెన్ డీ. నారాయణరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కుందూరు వీరకోటి రెడ్డి, సర్పంచ్ కే.మాధవి సిద్దయ్య, యూసఫ్, ఎంపీటీసీ అనంతలక్ష్మీ, బాల సత్యనారాయణ, ఆశీర్వాదం, బుజ్జి బాబు, బుల్లెట్ ఆనంద్, శ్రీనివాస్, ఏడుకొండలు, ఎంపీడీఓ జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదుపై పార్టీ నేతలతో సమీక్ష

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఓటర్ నమోదు కార్యక్రమం పై ఎమ్మార్వో వెంకటేశ్వర్లు వివిధ పార్టీల మండల అధ్యక్షులు, కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పోలింగ్ బూతుల వివరాలు,పోలింగ్ బూత్ సమస్యలు గురించి చర్చించడం జరిగింది.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి కుంభం శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నుండి తోటకూరి శంకర్, సిపిఐ నుండి ఈదుల బిక్షం రెడ్డి, సీపీఐ(ఎం) నుండి ఏర్పుల యాదయ్య, టిడిపి నుండి పగడాల లింగయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూటీఎస్ ముందంజ

నవతెలంగాణ-చందూరు



ఉపాధ్యాయుల పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో పిఆర్టియు. టీయస్ సంఘం ముందుండి పోరాటం చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు డివిఎస్ ఫణి కుమార్, ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి అన్నారు. సోమవారం చందూరు మండలంలోని జడ్.పి.హెచ్.స్. బోడంగిపర్తి, పుల్లెంల బంగారుగడ్డ. చండూర్ హై స్కూల్ తదితర పాఠశాలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో పిఆర్సి కమిషన్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, కంట్రీబ్యూషనరీ పెన్షన్స్ స్కీమ్ రద్దు చేయించేందుకు సంఘం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, గోనె మోహన్ రావు, మండల శాఖ అధ్యక్షులు ఎడ్ల బిక్షం, ప్రధాన కార్యదర్శి వలిపాషా నల్లగొండ అర్బన్‌శాఖ అధ్యక్షులు గాదె వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, కందిమల్ల నరసింహారెడ్డి, మర్రు నరసింహారావు, భగవంత రెడ్డి ఇన్యాసమ్మ ప్రసాద్, మమత, వాసంతి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్న సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి మండల పరిధిలోని కోల్ ముంతల్ పహాడ్ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 202 ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు రమావత్ రమేష్ నాయక్ అన్నారు. సోమవారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ మహేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సర్వేనెంబర్ 202 ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన సర్పంచ్ మరి కొంత మంది వ్యక్తులు కలిసి అక్రమంగా ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడుతున్నారని ఇట్టి భూమి కోట్ల రూపాయల విలువ చేస్తుందన్నారు. ఈ నిర్మాణ పనులకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను ఉవయెాగినస్తున్నారని అన్నారు. చేతిలో అధికారం ఉంది కదా అని నేను ఏమి చేసినా చెల్లుతుందన్న అహంకారంతో ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నారని అన్నారు. వెంటనే అధికారులు అక్రమ నిర్మాణ కట్టడాలను కూల్చివేసి ప్రభుత్వ భూమిని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గ్యార యాదగిరి, హరినాయక్, కే.శ్రీకాంత్, కిన్నెర యాదయ్య, మురళీ, నగేష్ పాల్గొన్నారు.



మణిపూర్ సంఘటనలపై నిరసన ర్యాలీ

నవతెలంగాణ-నాంపల్లి



మణిపూర్‌లో గిరిజన స్త్రీలపై జరిగిన అరాచకాలకు నిరసనగా నాంపల్లి మండల కేంద్రంలో సోమవారం మండల ఫాస్టర్స్ సంఘం ఆధ్వర్యంలో నరసన ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తలో నాంపల్లి మండల కాంగ్రెస్ నాయకులు గాదేపాక వేలాద్రి, తెలంగాణ ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం మాట్లాడారు. మణిపూర్‌లో మహిళలపై జరిగిన అఘాయిత్యానికి బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి, కేంద్ర హోం మంత్రి, మణిపూర్ ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో దైవజనులు, క్రైస్తవులు, కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలుపుతూ కే.హనన్యా పాల్ రాజ్, పీ.సాల్మన్, జీ.ఎజ్రా, ఎం.పేతురు, ఏ.జకర్య, కే.షాలేము రాజు, బీ.కృపాదానం, జీ. ప్రకాష్, ఈ.అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి

పద్మశ్రీ డాక్టర్ ఏ ఎస్.నారాయణ

నవతెలంగాణ సంస్థాన్ నారాయణపురం

మహిళలు తమలోని శక్తి సామర్థ్యాలతో స్వయం ఉపాధి చేపట్టి ఆర్థిక అభివృద్ధి సాధించాలని పద్మశ్రీ డాక్టర్. ఏ ఎస్.నారాయణ సూచించారు.స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ సహకారంతో సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో టైలరింగ్,ఎంబ్రాయిడరీ ఉచిత శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన 74 మంది మహిళలకు సర్టిఫికెట్లను,మొక్కలను సోమవారం పంపిణీ చేశారు. మహిళలు స్థానికంగా లభించే వనరులను వినియోగించుకుని స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని కుటుంబానికి జన్మభూమికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఎస్ఆర్టిఆర్ఐ డైరెక్టర్ రామలక్ష్మి మాట్లాడుతూ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ సహకారంతో గత 15 ఏళ్లుగా మండలంలో లో కుట్టు అల్లికల శిక్షణ శిబిరం ద్వారా 1200 మంది మహిళలకు ఉచితంగా శిక్షణను ఇచ్చినట్టు తెలిపారు.రాష్ట్రంలోని 40 కేంద్రాల్లో ఇలాంటి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి, సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి,ఎస్ ఆర్ టి గ్రామీణ సంస్థ ట్రైనింగ్ అధికారి విహారి కృష్ణ, మినీ క్రాప్స్ నిర్వాహకుడు,ఫ్యాషన్ డిజైనర్ కే. కృష్ణమూర్తి,సామాజిక కార్యకర్తలు పర్నే శివారెడ్డి,ఆమదాల పరమేశ్, శిక్షణ శిబిరం శిక్షకురాలు వినోద, ఫౌండేషన్ వాలంటీర్లు హరి ప్రసాద్, చారి తదితరులు పాల్గొన్నారు.

దేవాలయానికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో గల రంగనాయక ఆంజనేయ స్వామి టెంపుల్ 50 లక్షలు మంజూరు కోసం సోమవారం హైదరాబాద్ సెక్రటేయట్ లో మంత్రి ఛాంబర్ లో కలిసినట్లు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నోముల పద్మ మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్ , దేవదాయ కమిటీ చైర్మన్ పుట్ట కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు పుట్ట వీరేష్ యాదవ్ , నల్లమస సత్యనారాయణ, దొమ్మాటి రంధర్, జక్కిడి శేఖర్ రెడ్డి , గౌరారం నరేష్ , పలుపటి కొండల్ పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-బొమ్మలరామరం



మెడిసిటి హాస్పటల్, మేడ్చల్ వారి ఆధ్వర్యంలో సోమవారం జలాల్ పూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.సర్పంచ్ సంగిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించారు.ఈ క్యాంపులో భాగంగా బిపి, షుగర్ ,పరీక్షలు పాటు చెవి ,ముక్కు, గొంతు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్య, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.అవసరమైన వారికి మెడిసిట్ ఆస్పత్రిలో తీసుకెళ్లి ఉచిత ఆపరేషన్లు చేయడంతో పాటు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మెడిసిట్ మార్కెటింగ్ ఇంచార్జ్ కుమార్ గౌడ్, సత్యనారాయణ, డాక్టర్ రఘురాం, వైష్ణవి, ప్రియాంక, అనుజ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ కాలనీ ప్రారంభం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు అభివృద్ధిలో భాగంగా చేపట్టిన అండర్ పాస్ నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు, ఆలేరు ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి సహకారంతో, కేటాయించబడిన స్థలానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా కేటీఆర్ కాలనీగా నామకరణం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్‌చైర్మెన్‌పోరెడ్డి శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కౌన్సిలర్లు బేతి రాములు, మోర్తల సునీత రమణారెడ్డి, కందుల శ్రీకాంత్, మాజీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, ఏఎంసి డైరెక్టర్ పత్తి వెంకటేష్, పాషి కంటి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, ఎండి ఫయాజ్, బింగి గణేష్, కాసుల బాధ బన్నీ తదితరులు పాల్గొన్నారు.



జీపీ కార్మికుల సమ్మెకు సర్పంచ్ సంఘీభావం

నవతెలంగాణ-నాంపల్లి

గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 19వ రోజు నాంపల్లి మండలంలోని నెవిళ్ళగూడెం సర్పంచ్, బీజేపీ నాయకులు ఏరెడ్ల మంజుల నారాయణరెడ్డి సంఘీభావం తెలిపి కార్మికులకు మధ్యాహ్నా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యలను తొందరగా పరిష్కరించి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పూల వెంకటయ్య, తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మండల నాయకులు పల్లెటి హరికృష్ణ, వెంకటయ్య, గాదెపాక మరియమ్మ, బిక్షమయ్య, గణేష్ ,యాదగిరి, స్వామి, వ,ఈరమ్మ, సులోచన, పార్వతమ్మ, యాదమ్మ, జయమ్మ, అరుణ, సైదమ్మ, బిక్కు, జిమ్మికలాల్, జైపాల్ రెడ్డి, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

వరి నాట్లకు వేరే రాష్ట్రం వాళ్లు

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని మంతపురి గ్రామానికి చెందిన పసుల సతీష్ రెడ్డి ఏడేకరాల పొలంలో వరి నాటు వేయడానికి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 21 మంది మగవారు సోమవారం పొలానికి వచ్చారు. ఈ సందర్భంగా రైతు సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఎకరం పొలం వరి నాటు వేయడానికి 5500 రూపాయలు ఇస్తున్నామని అందుకు వారు నారు పీకి కట్టలు కట్టి వారే నారు పంచ్ వేసి నాటు వేస్తారని తెలిపాంః రోజుకు 7 నుండి 8 ఎకరాల పొలం నాటు వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఉదయం 5 గంటలకు వచ్చి సాయంత్రం 6 గంటలకు వెళ్ళిపోతారని తెలిపారు. మున్ముందు గ్రామాలలో ఉండే మహిళలు నాట్లు వేయకుండా మగవాళ్ల నాట్లు వేసే పరిస్థితి ఉంటుందని తెలిపారు. వారు చేసే పని చూడడానికి గ్రామస్తులు చాలామంది వచ్చి చూసి పోతున్నారు.

ట్రాక్టర్‌ను బావిలో పడేసిన గుర్తు తెలియని వ్యక్తులు

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని పల్లివాడ గ్రామానికి చెందిన నాగులంచ నరేష్ అనే రైతు పొలం దున్ని బావి దగ్గరే పార్క్ చేసిన ఫుల్ వీల్స్ తో ఉన్న ట్రాక్టర్ ను ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో పడేశారు. సోమవారం ఉదయాన్నే పొలం దగ్గరికి వెళ్లి చూసేసరికి ట్రాక్టర్ లేకపోవడంతో భయాందోళన గురైన నరేష్ పరిశీలనగా చూడడంతో బావిలో పడేసినట్లుగా వీల్స్ గుర్తులు ఉండడంతో వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న స్థానిక ఎస్సై ఎం లక్ష్మయ్య సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బావిలోని నీటిని తోడు వేయడానికి మూడు పంపుసెట్లను ఏర్పాటు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై ఎం లక్ష్మయ్య తెలిపారు.